
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్

శుక్రవారం 4 ఆగస్టు 2017 | 20

నాటి బలిదానాలకు కారకులు
కాంగ్రెస్ నాయకులే..




మాట్లాడుతున్న నాగేందర్‌గౌడ్

7

- నేడు అభివృద్ధిని కేసులతో ఆపేది వీరే..
- విధిలేని పరిస్థితిలో కాంగ్రెస్ తెలంగాణ బిల్లు పెట్టింది
- నేరెళ్ల ఘటనను కావాలనే పెద్దది చేస్తున్నారు
- టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ నాగేందర్‌గౌడ్

రైతులకు ఆహ్వానం



- త్వరలో సీఎంతో భేటీ
- జిల్లా నుంచి వంద మంది అన్నదాతల ఎంపిక
- ప్రగతి భవన్ వేదికగా త్వరలో సమావేశం
- రైతు సమస్యలు, ప్రభుత్వ పథకాలపై చర్చ
- పెట్టుబడి ప్రోత్సాహకంపై సూచనలు, సలహాలు

రైతు సమస్యలు, పెట్టుబడి ప్రోత్సాహంపై చర్చించేందుకు జిల్లాకు చెందిన రైతులు సీఎం కేసీఆర్‌తో భేటీ కానున్నారు. క్లస్టర్‌కో రైతు వంతున జిల్లా నుంచి ఎంపిక చేసిన వంద మంది రైతులు సీఎంతో ముఖాముఖి మాట్లాడను న్నారు. రైతు ప్రోత్సాహం మార్గదర్శకాలు రూపొందించేందుకు అన్నదాతల సల హాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోవాలనే ఉద్దేశంతో ఒక్కో జిల్లా నుంచి వంద మంది రైతు లతో ముఖాముఖి సమావేశం కావాలని సీఎం కేసీఆర్ నిర్ణయిం చారు. ప్రభుత్వం ప్రకటించిన ఏడాదికి ఎకరాకు రూ.8 వేల ఆర్థిక సహాయంపై రైతులు ఏమనుకుంటున్నారనే విషయాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకు న్నారు. సబ్సిడీ విత్తనాలు, పంట రుణాలు, వ్యవసాయ యంత్రాల పంపిణీ, వర్షాభావ పరిస్థితులు, వేసిన పంటల తీరు, పెట్టుబడుల కోసం పడుతున్న ఇబ్బందుల గురించి ఆయన రైతులతో ముచ్చటించనున్నారు.

7లో

పూలు, పండ్ల ధరలకు
రెక్కలు

20

వరలక్ష్మీ వ్రతం ఎఫెక్ట్

శ్రావణ మాసం, అందులోనూ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఉండడంతో మార్కెట్‌లో పూలు, పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. వాటి ధరలు గణనీయంగా పెరిగాయి. దీంతో కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.





దళిత యువరైతు
ఆత్మహత్య

3

అప్పులబాధ తాళలేక దళిత రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన బూర్గుపల్లిలో గురువారం జరిగింది. 15 రోజులుగా వరుణుడు మొహం చాటేయడం, ఎండలు ఉండటంతో పంటలు ఎండు ముఖం పట్టాయి. ఈ ఏడాదీ అప్పులు తీరవని మనస్తాపంతో పొలం వద్ద పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇతనికి కెనరా బ్యాంకులో రూ.40వేలు, ప్రైవేటుగా రూ.3లక్షలకు పైగా అప్పులు ఉన్నాయి.

దిగొచ్చిన కోడి

- తగ్గుముఖం పట్టిన చికెన్ ధర
- లైవ్ రూ.68, డ్రెస్డ్ రూ.120, స్కిన్ లెస్ రూ. 140
- మాంసం వ్యాపారులపై శ్రావణ మాసం దెబ్బ
- వెలవెలబోతున్న దుకాణాలు

శ్రావణమాసంలో చాలా మంది మాంసాహారం, మద్యానికి దూరంగా ఉంటారు. దీంతో చికెన్ ధరలు తగ్గుముఖం పట్టాయి. దుకాణాలు వెలవెలబోతున్నాయి. లైవ్ రూ.68, డ్రెస్సింగ్ చేసిన మాంసం రూ.120, స్కిన్ లెస్ రూ.140కి విక్రయిస్తున్నారు.

19లో



వేదానికి నిలయం 'కీసరగుట్ట'

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

పరిశ్రమలతో 'ఉపాధి' బాట

- 'టీఎస్- ఐపాస్'తో 321 పరిశ్రమలు
- రూ.11.68 కోట్లు పెట్టుబడి, 10,850 మందికి ఉపాధి
- రూ.21 కోట్లతో సెల్‌ఫోన్ల విడిభాగాల తయారీ ఏర్పాటు
- జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరక్టర్ రాజేశ్వర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :



నూతన పారిశ్రామిక విధానంలో టీఎస్-ఐపాస్ వచ్చాక జిల్లాలో రూ.11.68 కోట్లు పెట్టుబడితో 321 పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఈ పరి శ్రమల ద్వారా 10,850 మందికి ఉపాధి పొందుతున్నారు. అందులో రూ.130 కోట్ల పెట్టుబడితో 73 సూక్ష్మ పరిశ్రమలు వచ్చాయి. దీని ద్వారా 584 మంది ఉపాధి పొందుతున్నారు. రూ. 522 కోట్ల పెట్టుబడితో 171 చిన్న తరహా పరిశ్రమలు స్థాపించగా, 2394 మంది నిరుద్యోగులు ఉపాధి పొందు తున్నారు. రూ. 197 కోట్లతో 17 మధ్యతరహా పరిశ్రమలు ఏర్పడ్డాయి. వీటిలో 1870 మంది ఉపాధి పొందుతున్నారు. అదే విధంగా రూ.1470 కోట్లతో పెద్ద తరహా పరిశ్రమల స్థాపన జరిగింది. మొత్తం 6090 మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. రూ.200 కోట్ల పెట్టుబడితో 31 మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేయటం జరిగింది. వేయి మందికి పైగా నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు విదేశీలు ముందుకు వస్తున్నారు. హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటంతో పాటు విద్యుత్, రోడ్లు, ఇక్కడ కావాల్సిన పనివాళ్లు (స్కిల్స్ వర్కర్స్) అందుబాటులో ఉండటంతో పరిశ్రమల స్థాపనకై ఆసక్తిని చూపుతున్నారు. కొత్తూరులో నాట్కో ఫార్మలిమిటెడ్ యూనిట్ విస్తరణకు కోసం అనుమతులు కోరటం జరిగింది. రూ.183 కోట్లతో రిసర్చ్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే మహేశ్వరం పరిధిలోని రావిర్యాలలో రూ.46 కోట్లతో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయనున్నారు. అలాగే రెడ్యూసీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 200 కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. మహేశ్వరం మండలంలో మైక్రోమాక్స్ రూ.21 కోట్ల పెట్టుబడితో సెల్‌ఫోన్ల విడిబాగాల తయారీని ఏర్పాటు చేసింది. ఉద్యోగాల్లో 86శాతం స్థానికులకు ప్రాధాన్యతనిచ్చారు. కొత్తూరులో రూ.990 కోట్లతో పీఎన్‌జీ ప్రాజెక్టును నెలకొల్పారు. సర్ఫ్, శాంపోల తయారీ చేస్తున్నారు. అలాగే శ్రీనాథ్ రోటో ప్యాక్ పరిశ్రమను నెలకొల్పటం జరిగింది. రూ.260 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమలో ప్రస్తుతం 400 మంది ఉపాధి పొందుతున్నారు. ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆదిభట్లలో మెగా టాటా లాక్సిమార్టిన్ పరిశ్రమను 3 యూనిట్లుగా ఏర్పాటు చేస్తున్నారు.

తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల ప్రాంతాల్లో పలుగురాళ్లు ఎక్కువగా ఉన్నాయి. 12స్మూక్ష యూనిట్లు ఏర్పాటు చేసేందుకు అనుమతులను కోరటం జరిగింది. కొత్తూరు, నంది గామ, ఫరూక్‌నగర్ ప్రాంతాల్లో కేక్ క్రీముల తయారీ పరిశ్రమలు ఏర్పాట య్యాయి. నందిగామలో రూ.10కోట్లతో ఆహార తరహా చిన్నతరహా పరి శ్రమను నెలకొల్పారు. 200 మంది ఉపాధి పొందుతున్నారు.

- వేదం, ఆగమం, స్మార్థం కోర్సులు
- ముగ్గురితో మొదలై వందకు చేరిక..
- కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం..

భారతీయ సంస్కృతి సంప్రాదాలయాలకు మూలం వేదం. వేదం అంటే శివుడు... శివుడు అంటే వేదం అంటాం... వేదభ్యాసం చేసిన ప్రతి ఒక్కరూ శివునికి ప్రీతిపాత్రులవుతారని శాస్త్రం మనకు చెబుతోంది. పాశ్చాత్య ధోరణీ ఆధునిక పోకడలు రాజ్యమేలుతున్న ఈ కాలంలో కొంత వేదమే జీవనాధారంగా ప్రశాతంతకు నిలయం చేసుకుంటున్నారు సుప్రసిద్ధ శైవ క్షేత్రమై కీసరగుట్టలోని శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వేద పాఠశాలల్లో వేద విద్యనభ్యసిస్తున్నారు.



కీసరగుట్టలో వేద పాఠశాల

కీసర : ప్రపంచ దేశాలోకెల్లా మనదేశంలోనే వైధిక సంస్కృతి సంప్రాదాయాలకు అత్యధిక ప్రాధ న్యతనిస్తూంది. మన దేశ ఆచారాలు, సంస్కృతికి ఆకర్షితులై ప్రపంచ దేశాల ప్రజలకు మన దేశం వైపు కన్నేతి చూస్తుంటే, మనం మాత్రం పాశ్చత్య దేశాల అలవాట్లకు మోజు పెంచుకుంటున్న తరుణంలో కీసరగుట్టలో నేటి తరానికి భారతీయ సంస్కృతిని అందించాడానికి టీటీడీ అధ్వర్యంలో వేద పాఠశాలను నెలకొల్పి విద్యార్థులకు వేద విద్యను అందిస్తున్నారు. కాగా భవిష్యత్ తరాలకు వేద విద్యనందించాలనే సద్దుద్ధేశ్యంతో శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వ స్వామి ఆలయ ఆధ్వర్యంలో టీటీడీ 1981లో ముగ్గురితో కీసరగుట్టపై వేద విద్యను మొదలు పెట్టింది. 36 సంవత్సరాలుగా దాదాపు వెయ్యి మందికి పైగా విద్యార్థులకు స్మార్థం, ఆగమం, వేదంలో విద్యార్థులకు విద్యను బోధిస్తూన్నారు. కాగా ప్రకృతి రమణీయం మధ్య,చుట్టు కోండలు, కోనలు, సాక్ష్యాత్తు పరమశివుడే కొలువైన శైవక్షేత్రం కావడంతో నిత్యం వేధఘోషతో కీసరగుట్ట మారిమోగి పొంతుంది.కాగా వేద పాఠశాలలో చేరిన విద్యార్థులకు టీటీడీ విద్యార్థి పేరిట వేదంలో 3 లక్షలు, స్మార్థంలో 1లక్ష, శైవ ఆగమములో 1లక్ష చొప్పున బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తారు. విద్యార్థులు కోర్సు పూర్తి చేసిన ఆనంతరం కోర్సులో ఉతీర్ణత సాధింస్తే డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీతో కలిపి విద్యార్థులకు నగదు ప్రోత్సహకం అందిస్తారు. అదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు వేసి సత్కారిస్తారు. దీంతో టీటీడీ వేద పాఠశాల అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉదయం 4 గంటలకు నిద్ర లేవడం, గంటల వరకు కాలకృత్యాలు పూర్తి చేసుకోవడం, వరకు సంధ్యావందనం, ఆనంతరం సుప్రభాతం, చింతన, 7 గంటలకు పాలు,ఫలహారం, 8.30 గంటలకు పార్థన తర్వాత తరగతి గదులు ప్రారంభమౌతాయి. సాయంత్రం 6గంటల వరకు కొనకసాగిన తరగతుల ఆనంతరం విద్యార్థుల స్వీయ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6.30 గంటలకు సాయం సంధ్యా వందనం, విష్ణు సహస్రానామ పారాయణంణం. గంటలకు రాత్రి భోజనం, 9గంటలకు భగవద్గీత పారాయణం, 9.45 గంలకు నిద్రకు ఉపక్రమించడం జరుగుతుంది. ఇలా విద్యార్థులు 12 ఏళ్ల పాటు నిరంతరం వేద విద్యను ఆభ్యసించి భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్నారు. విద్యార్థులు వేదంలో రాణిస్తునే ఆటల్లో మేము తక్కువ కాదని నిరుపించుకోవడానికి ఆట విడుపుగా ప్రతి సాయంత్రం వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించుకొని చక్కటి ఆహ్లాదకరమైన జీవనం సాగిస్తారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు కొంతమంది ఆంగ్లంలోనూ రాణించి ప్రస్తుతం కొంత మంది విదేశాల్లో స్థిరపడినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కాగా పాఠశాల అభివృద్ధి కోసం తిరుపతి తిరుమల దేవస్థానం అధిక నిధులు కేటాయిస్తు పాఠశాల అభివృద్ధికి నిత్య కృషి చేస్తోంది.



స్నాతకోత్సవం జరిగే సమావేశం మందిరం



వేద విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు

పసుపు కుంకుమల విశిష్టత



తాండూర్: శుకార్యాల్లోనూ, పూజా పునస్కారాల్లోనూ పసుపు, కుంకుమల వాడకం తప్పనిసరి. అవి సర్వదా మంగళకరమని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు ఔషధ విలువలు గల క్రిమిసంహారక పదార్థం. ఇది వృక్ష సంతతికి చెందింది. భారతీయ సంస్కృతిలో ఈరెండింటికీ ఎంతో విశిష్టత ఉంది. స్థల శుద్ధికోసం, ఇళ్లలో గడప అలంకరణ కోసం పసుపు, కుంకుమలను వాడతారు. గాయాలైనప్పుడు పసుపు అద్దుతారు. ఇది చర్మానికి రక్షణ కల్పిస్తూ శరీరకాంతిని ఇనుమడింపజేస్తుంది. అందుకే స్త్రీలు పసుపును కాస్మోటిక్‌లా వినియోగిస్తారు. పూజాద్రవ్యాల్లో కీలకపాత్ర పోషిస్తూ ఆధ్యాత్మికతను పంచడంతో పాటు పసుపు గృహాల్లో వంటకు ఎంతో ఉపయోగపడుతుంది. దీంతో క్యాన్సర్ కూడా నివారితమవుతుందని పలు పరిశోధనలు రుజువు చేశాయి. ఇక కుంకుమ మన శరీరంలో ఆత్మజ్యోతి స్వరూపంలో ఉంటుంది. అలాగే దీనిని బొట్టులా ధరించడం వల్ల ముఖంలో కళ ఉట్టిపడుతుంది.సూర్యుని నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాలు కూడా శరీరంలోకి ప్రవేశించకుండా బొట్టు కాపాడుతుందంటారు. అందుకే పసుపు, కుంకుమ హైందవ సంస్కృతిలో భాగమయ్యాయి.

మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

● పీఆర్టీయూ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయలక్ష్మి

ఉద్యోగపర్వం



తాండూర్: మహిళా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. భార్యభర్తలు ప్రభుత్వ ఉద్యోగులు అయినప్పుడు వారిని ఒకేప్రాంతంలో నియమించాలి. మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పనిచేసే ప్రాంతంలో కనీస వసతులు కల్పించాలి. సరైన సౌకర్యాలు కల్పించక పోవడంతో మహిళా ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా మానసిక ఆందోళనతో అనారోగ్యాలకు గురవుతున్నారు. మహిళా ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, హక్కులను సరిగా గుర్తించక పోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. దీనికి ప్రభుత్వాలు జవాబుదారీ కావాల్సి ఉంటుంది. మహిళా ఉద్యోగులపై ఎలాంటి అఘాయి త్యాలు జరగకుండా చట్టాలు తేవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం మహిళా ఉద్యోగుల సమస్యలపై స్పందించి ప్రభుత్వ ఉద్యోగులైన భార్య భర్తలను ఒకే ప్రాంతంలో నియమించేలా చూడాలి.

చెరువుల వెలవెల... మత్స్యకారులు విలవిల..!

● ఆశించని స్థాయిలో కురవని వర్షాలు
● చెరువుల్లోకి చేరని నీరు
● ఆందోళనలో మత్స్యకారులు

పరిగి : సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఆశించినస్థాయిలో వర్షాలు కురవలేదు. మొదట్లో కురిసిన వర్షాలు, ఆ తర్వాత మొఖం చాటేశాయి. ఆడపా దడపా కురుస్తున్న చిరు జల్లులు పంటల వరకు సరిపెడుతున్నది. అయితే ఆశించిన వర్షాలు కురవకపోవడంతో నీరు లేక చెరువులు వెలవెలబోతున్నాయి. చెరువులపై నమ్మకం పెట్టుకున్న మత్స్యకారుల బ్రతుకులు మరీ దుర్భరంగా మారే పరిస్థితులు లేకపోలేదు. చేపల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులు అష్టకష్టాలను ఎదుర్కొంటున్నారు. మత్స్యకారులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని పలువురు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కులవృత్తికి స్వస్తి పలకాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వాలు, స్థానిక పెత్తందారులు, నాయకులు తమపై అవలంభిస్తున్న విధానాల వల్ల ఇటు వృత్తిని వీడలేక ఆటు ఇతర పనులు చేయలేక కొట్టుమిట్టాడుతున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 18 మండలాల్లో ఎక్కడా చెరువుల్లోకి నీరు చేరలేదు. ప్రధానంగా జిల్లాలోని పరిగి, దోమ, కులకచర్ల, షాబాద్, యాలల, తాండూరు, బషీరాబాద్, పెద్దేముల్, బొంరాసిపేట్, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల్లో మత్స్యకారుకులకు 70 చెరువులు, ఆరు రిజర్వాయర్లు ఉన్నాయి. వీటి పరిధిలోని 50 వరకు మత్స్య సహకార సంఘాలు ఉంటాయి. పై సూచించిన ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల్లో వందలాది మత్స్యకార్మికులు ఉన్నారు. వీరికి ప్రస్తుతం ఉపాధిలేక ఉసూరుమంటున్నారు. పరిగి డివిజన్‌లోని ఏ ఒక్క చెరువులోనూ చుక్కా నీరు చేరలేదు. అయితే ఇప్పటివరకు చేపపిల్లలను కూడా వదలలేదు. వర్షాభావ పరిస్థితుల కారణంగా కుంటలు, చెరువుల్లో నీరు లేకపోవడంతో మత్స్యకారుల బ్రతుకులు వీధిన పడుతున్నాయి.

కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మొదలే సమస్యల్లో ఉన్న మత్స్యకారులకు చెరువుల్లో ఉన్న కొద్దిపాటి నీళ్లు ఇంకిపోవడంతో వారి బతుకుదెరువుపై దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. లక్నాపూర్, ఏర్పుమల్ల, కోట్‌పల్లి, జుంటుపల్లి, కాగ్నా రిజర్వాయర్‌లోనూ ఇంకా నీరుచేరలేదు. వర్షాలు కురవకపోవడంతో మత్స్యకారుల బతుకులు ఒడ్డున పడిన చేపల్లా తయారవుతున్నాయి. పరిగిలో ఉన్న మత్స్య కార్యాలయాన్ని జిల్లా పునర్విభజనలో భాగంగా వికారాబాద్‌కు తరలించారు. మత్స్య సహకార సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం కరువైందని వాపోతున్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

నీరటి నరహరి, మత్స్యకారుల సంఘం పరిగి డివిజన్ కార్యదర్శి



సరిగా వర్షాలు కురవని కారణంగా చెరువుల్లోకి నీరు చేరలేదు. మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి. చెరువులు నిండనిదే సర్పంచ్‌లు లీజ్ కట్టమని చెబుతున్నారు. ఎక్కడా చూసిన చెరువుల్లో చుక్కానీరులేదు. మత్స్యకారుల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. మత్స్యకారులను సర్పంచ్‌లు, కార్యదర్శులు వేధిస్తున్నారు. లీజులను నిలిపివేయాలి. కరువు ఫ్యాకేజీ కింద అన్ని విధాలా సహాయ సహకారాలు చేపట్టాలి. మత్స్యశాఖ ద్వారా ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం వస్తుంది. అయితే మత్స్యకారుల గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం చిన్నచూపు చూడడం వల్ల రోడ్డున పడుతున్నాం.



అడుగు నీరు చేరని లక్నాపూర్ ప్రాజెక్టు



నీరు లేని పుట్టపహాడ్ చెరువు

లారీ ఢీకొని యువకుడి మృతి



మృతి చెందిన లక్ష్మప్ప

కరన్‌కోట్ : లారీ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం తాండూరు పట్టణం, ఇందిరాచౌక్ సమీపంలో జరిగింది. తాండూరు మండలం కరన్‌కోట్ గ్రామానికి చెందిన ఎం.లక్ష్మప్ప(26) కూలీగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి లక్ష్మప్ప ఇందిరాచౌక్ సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్‌బంక్ వద్ద రోడ్డు దాటుతుండగా, లారీ(ఏపీ24.టీఏ.1269) ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మున్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ట్రాక్టర్ ఢీకొని తండ్రీకొడుకులకు తీవ్ర గాయాలు

తండ్రి పరిస్థితి విషమం.. హైదరాబాద్ ఆస్పత్రికి తరలింపు



గాయపడిన అశోక్

కొడంగల్ : ట్రాక్టర్ ఢీకొని తండ్రి,కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో జరిగింది. హస్నాబాద్‌కు చెందిన ఎంట్ల వెంకటయ్య కుమారుడు అశోక్ కోస్గిలోని బ్రిలియంట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వెంకటయ్య కుమారుడిని పాఠశాలలో వదిలి పెట్టేందుకు ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళ్లాడు. ఈ క్రమంలో గ్రామంలోని బస్టాండ్ సమీపంలోకి రాగానే ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో వెంకటయ్య(42)కు కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా అశోక్(14) తలకు, కాలుకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు వెంటనే గాయపడిన తండ్రీ కొడుకును కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై వెంకటయ్య భార్య వెంకటలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇద్దరిపై కిడ్నాప్ కేసు

పెద్దేముల్ : మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటశ్రీను తెలిపారు. ఖానాపూర్‌కు చెందిన తడుకల శివకుమార్(23) బాలికను కిడ్నాప్ చేశారు. రెండు రోజులుగా అమ్మాయి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు శివకుమార్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ వెంకటశ్రీను కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. శివకుమార్ ఆచూకి తెలుసుకుని పట్టుకున్నారు. అమ్మాయిని ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు. శివకుమార్‌పై అత్యాచారం కేసుతోపాటు కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతడికి సహకరించిన అన్న అనంతప్పపైనా అదే కేసు నమోదు చేశామని ఎస్ఐ.పేర్కొన్నారు.

బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం

సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా

కొడంగల్ : అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకుంటామని సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా అన్నారు. మండల పరిధిలోని రావుల్‌పల్లికి చెందిన లక్ష్మప్ప అప్పుల బాధతో రెండు నెలల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయంపై గురువారం సబ్ కలెక్టర్ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబంతో ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రైతు పేరుతో ఉన్న పాస్ పుస్తకాలు, అప్పులు ఇచ్చిన వారి వివరాలు, బ్యాంకు రుణాలు తదితర వాటిని పరిశీలించారు. పంటల సాగు కోసమే అప్పులు చేశాడా అనే దానిపై కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. రైతు కుటుంబ వివరాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు పంపించి న్యాయం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్, ఆర్ఐ ఆనంద్, వీఆర్వో ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్యకుగల కారణాలను తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

'టీఆర్ఎస్ ప్రభుత్వానికి రేవంత్‌రెడ్డి అంటే భయం'

వికారాబాద్ అర్బన్ : టీఆర్ఎస్ నాయకులు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీడీఎల్‌పీ నేత రేవంత్‌రెడ్డి అంటే భయమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రంగరాజు అన్నారు. గురువారం రేవంత్‌రెడ్డి అరెస్ట్‌కు నిరసనగా స్థానిక ఎన్‌టీఆర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంతో పాటు డ్రగ్స్ మాఫియాను తరిమి కొట్టాలని కోరుతూ హార్టికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థులు చేపట్టిన దీక్షలకు మద్దతు తెలిపిన రేవంత్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను పెంచి పోషిస్తుంది టీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తరువాత రాష్ట్రంలో 57 పబ్బులకు అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. అత్యంత ఖరీదైన పాఠశాలలో డ్రగ్స్ వాడడం, అదీ పోలీస్ వ్యవస్థకు తెలియకుండా ఉండడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలనీ లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రాజేష్, అనీల్, ప్రితమ్, తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతు ఆత్మహత్య

అనంతగిరి : అప్పులబాధతో ఓ దళిత రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం జరిగింది. బూర్గుపల్లి గ్రామానికి చెందిన గంగారం నర్సింహులు తాతల నుంచి సంక్రిమించిన రెండు ఎకరాల భూమితోపాటు ప్రభుత్వం ఇచ్చిన రెండెకరాల అసైన్డ్ భూమి, మరో మూడెక రాలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద కౌలుకు తీసుకుని ప్రత్తి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నాడు. మూడు సంవత్సరాలుగా అతివృష్టి అనావృష్టితో పంటలు పండక అప్పుల్లో కూరుకుపోయాడు. వీటికితోడు గత సంవత్సరం నర్సింహులు చెల్లెలు శివలీల వివాహం జరిపించాడు. ఈ సంవత్సరం పంటలు బాగ పండితే అప్పు తీర్చాలనుకున్నాడు. కాగా 15 రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతోపాటు ఎండలు విపరీతంగా ఉండి మొక్కజొన్న, పత్తి పంటలు ఎండుముఖం పట్టాయి. దీంతో నర్సింహులు ఆందోళన చెందడం ప్రారంభించాడు. ఇక ఈ సంవత్సరం కూడా చేసిన అప్పులు తీరవని భావించి గురువారం సాయంత్రం పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఇది గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడికి వికారాబాద్ కెనర బ్యాంకులో రూ. 40 వేలు, అదేవిధంగా ప్రైవేటుగా మూడు లక్షలకు పైగా అప్పులు ఉన్నాయి. మృతుడికి భార్య లక్ష్మీ, ఒక బాలుడు ఉన్నారు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వర్షం కురువాలని మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామంలో ప్రజలు కప్పకావడి నిర్వహించారు. పదిహేను రోజులుగా వర్షాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో వర్షం కురువాలని కప్పకావడి నిర్వహించారు. 'వర్షాలు కురవాలి రామోజి రామా' అంటూ మహిళలు పాటలు పాడుతూ గ్రామంలోని వీధుల గుండా ఊరేగారు. గురువారం కులకచర్లలో కురిసిన మోస్తారు వర్షం కుస్మసముద్రం ప్రాంతంలో కురువలేదు. - కులకచర్ల



ఇంటర్వ్యూ



స్కూల్‌గేమ్స్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యం

ఎస్‌జీఎఫ్ పరిగి జోనల్ కార్యదర్శి ఎండీ ఖాజా

పరిగి: ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఎస్‌జీఎఫ్ పరిగి జోనల్ కార్యదర్శి ఎండీ ఖాజా తెలిపారు.

ప్ర: ఎస్‌జీఎఫ్ ఉద్దేశమేమిటి.?

జ: విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలన్నదే లక్ష్యం. క్రీడలకు ప్రభుత్వం ఏలాంటి నిధులు విడుదల చేయడం లేదు. డబ్బుల ఖర్చు లేకుండా క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో తదితర ఆటను జోనల్‌స్థాయిలో నిర్వహించి, ప్రతిభావంతులను జిల్లా, రాష్ట్ర స్థాయికి పంపిస్తున్నాం.

ప్ర: పరిగి జోన్‌లో పీఈటీ పోస్టులేన్ని.? ఎందరూ పని చేస్తున్నారు.?

జ: 35 మంది పీఈటీలు పని చేయాల్సి ఉండగా, ప్రస్తుతం 12 మంది మాత్రమే ఉన్నారు.

ప్ర: రెండు నెలల ట్రీఆర్‌సీ ప్రొగ్రామ్‌తో క్రీడలకు అభ్యతరమా.?

జ: రెండు ట్రీఆర్‌సీలో ఖాళీగా ఉన్న మూడు పీరియడ్లను కూడా ట్రీఆర్‌సీకి కేటాయించారు. దీంతో విద్యార్థులను క్రీడలను ఆడించేందుకు సమయం లేదు. దీని వల్ల విద్యార్థులు క్రీడలకు దూరమయ్యే అవకాశం ఉంది.

ప్రారంభానికి సిద్ధంగా మోడల్ స్కూల్ భవనం

కులకచర్ల: మండల పరిధిలోని ముజాహిత్‌పూర్‌లో కొనసాగుతున్న మోడల్ స్కూల్ భవనం నిర్మాణం పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ముజాహిత్‌పూర్ గ్రామంలో మోడల్ స్కూల్ 2013-14 విద్యా సంవత్సరంలో 6,7,8 తరగతులతో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంతో ప్రారంభమైంది. ప్రస్తుతం పాఠశాల పదో తరగతి వరకు ఇంటర్ రెండో సంవత్సరం కొనసాగుతోంది. పాఠశాలలో 500 మంది, కళాశాలలో 200 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం చదువుతున్నారు. మొదట్లో మోడల్ స్కూల్ స్థానిక ప్రాథమిక పాఠశాల భవనంలో ప్రారంభమైంది. అనంతరం భవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు రూ.3 కోట్లకు పైగా విడుదల చేసింది. భవనానికి చివరి దశ రంగులు వేస్తున్నారు. త్వరలోనే భవనం ప్రారంభోత్సవం చేసేందుకు అధికారులు, ఇటు అధికార పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులు ఉన్నాయి. ఇక్కడ చదివిన విద్యార్థి వినోద్ ఎన్‌ఐటీ తమిళనాడు రాష్ట్రంలోని కళాశాలకు ఎంపికయ్యాడు. ఇక్కడ పదో తరగతి చదివిన చాలా మంది విద్యార్థులు బాసర ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారు. చాలా మంది విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు. మండల కేంద్రానికి 8 కిలో మీటర్ల దూరంలో మోడల్ స్కూల్ ఉండటంతో విద్యార్థులు రోజు పాఠశాలకు వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమయానికి బస్సులు లేక 5 కిలో మీటర్లు నడిచి వెళ్తున్నారు. మోడల్ స్కూల్‌ను రెసిడెన్సియల్‌గా మారుస్తే విద్యార్థులకు ఇబ్బందులు తొలగడంతో పాటు విద్యలో మరింత రాణించే అవకాశం ఉంటుంది.



మాడల్ స్కూల్ భవనం

మోడల్ స్కూల్ అభివృద్ధికి కృషి



మండల పరిధిలోని ముజాహిత్‌పూర్ మోడల్ స్కూల్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. నిర్మించిన భవనాన్ని త్వరలోనే ప్రారంభోత్సవం చేయిస్తాం. మాడల్ స్కూల్‌ను రెసిడెన్సియల్‌గా మార్చాలని ప్రభుత్వానికి నివేధిస్తాం. పాఠశాలకు మరిన్ని బస్సులు నడిపేందుకు అధికారులతో మాట్లాడుతాం. ఇక్కడి విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించడం అభినందనీయం.

- ఎంపీపీ అరుణ

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యుత్ సిబ్బంది

పూడూరు: విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ పద్దతిలో పని చేస్తున్న ఉద్యోగులను విలీనం చేయడం పట్ల ఆ శాఖ ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ విద్యుత్ సబ్ స్టేషన్‌లో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ, ఏళ్లుగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న తమను ప్రభుత్వం విలీనం చేయడం సంతోషకరం అన్నారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మెన్ వెంకటేశం, రహీం, కాంట్రాక్ట్ ఉద్యోగులు రామకృష్ణ, సాధక్, సత్యయ్య, కాశయ్య, ఆంజనేయులు, ప్రకాష్, సాయిలు, సంజీవ్‌లు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు సూచిక బోర్డులు

కులకచర్ల: జరిగిన ఉపాధి పనుల దగ్గర ఏర్పాటు చేసేందుకు సూచిక బోర్డులను తయారు చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద ఫారంపాండ్ పనుల దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు ఏపీవో మల్లికార్జున్ తెలిపారు. చేపట్టిన ఫారంపాండ్ అంచనా, వేయాలు ఈ సూచిక బోర్డుపై ఏర్పాటు చేస్తామన్నారు. మండల పరిధిలో 500 సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే వ్యక్తిగత మరుగు దొడ్లు, పాఠశాలల్లో నిర్మించిన వంట గదులకు కూడా వాటికి అయిన ఖర్చుల వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పనులు జరిగిన ప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

వంటగ్యాస్‌పై రాయితీని ఎత్తివేయొద్దని వినతి

పరిగి: వంటగ్యాస్ సబ్సిడీని మధ్యతగరతి కుటుంబాలకు వర్తింపజేయాలని కోరుతూ, వైసీపీ ఆధ్వర్యంలో గురువారం పరిగి డిప్యూటీ తహసీల్దార్ గోవిందమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం వంటగ్యాస్‌పై రాయితీని ఎత్తివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాయితీని ఎత్తివేయడం ద్వారా పేదలపైనే ఎక్కువ భారం పడుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేనిచో ఆందోళనలు చేపడతామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నాయకులు ఆనంద్, బేగ్, కన్నా తదితరులు ఉన్నారు.

ఇళ్ల మధ్య స్తంభాలు వద్దని వినతి

కులకచర్ల: కులకచర్ల గ్రామంలోని జనవాసాల మధ్య నుంచి కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయకూడదని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామ పరిధిలో చౌడాపూర్ రహదారిలో కొత్తగా పెట్రోలు బంక్ నిర్మాణం అవుతుంది. ఇందుకోసం సంబంధిత యజమానులు కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామం బయట నుంచి కాకుండా ఇళ్ల మధ్య నుంచి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైన్లు లాగేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఇరుకు వీధుల కారణంగా ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొత్తగా ఇక్కడ స్తంభాలు ఏర్పాటు చేస్తే మరిన్ని ఇబ్బందులు ఏర్పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన స్తంభాలు

'సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి'

కులకచర్ల: సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రతలు వహించాలని స్థానిక వైద్యాధికారి మురళీకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించి వ్యాధుల పట్ల తీసుకోవల్సిన జాగ్రతల గురించి వివరించారు. ఈ నెల 10 జాతీయ నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో నూలి పురుగుల మాత్రలు పంపిణీ చేస్తారని, వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. రూబెల్లా(తట్టు)పై ఒకే టీకాను ఇవ్వనున్నారని, ఈ టీకాను 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వేయించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉంటూ ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో చంద్రప్రకాష్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు నర్సింహులు, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



వ్యాధుల పట్ల ప్రచారం చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

పరిగి: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల సెంటర్‌లో, బిల్ కలెక్టర్లుగా ఏళ్ల తరబడి పని చేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని చేపట్టిన సమ్మె గురువారం మూడవ రోజుకు చేరుకుంది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ, గత 10 నుంచి 15 ఏళ్లుగా కార్మికులుగా పని చేస్తున్న తమకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీఎం నాయకులు ఆనంద్, జంగయ్య, ప్రకాశ్, మొగులయ్య, భీమయ్య, సుధాకర్, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తంచేస్తున్న ఉద్యోగులు

కులకచర్లలో మోస్తారు వర్షం

కులకచర్ల: కులకచర్లలో ఓ మోస్తారు వర్షం కురిసింది. గురువారం మధ్యాహ్నం ఓ మోస్తారు వర్షం కురిసింది. పదిహేను రోజులుగా వర్షాలు లేక ఎండుతున్న పంటలకు జీవం పోసినట్లయింది. కురిసిన వర్షం కూడా మండల పరిధిలోని చుట్టు పక్కల గ్రామాల్లోనే కురిసింది.

దోమలో...

దోమ: దోమ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం రాత్రి, గురువారం సాయంత్రం సమయాల్లో ఓ మోస్తారు వర్షం కురువడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. వారం రోజుల నుంచి వర్షాలు పడకపోవడంతో వేసిన మొక్కజొన్న, జొన్న, కంది, పెసర, బెబ్బరు తదితర పంటలు ఎండుముఖం పట్టాయి. రెండు రోజుల్లో వర్షం పడటంతో పంటలు కళకళ లాడుతున్నాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



'చదువుతోపాటు, క్రీడల్లోనూ రాణించాలి'

పరిగి: విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లోనూ రాణించాలని పరిగి జడ్పీహెచ్‌ఎస్‌నెం.01 పాఠశాల హెచ్‌ఎం రామ్మోహన్ అన్నారు. ఎస్‌జీఎఫ్ అండర్-16 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, క్రీడాల్లో ప్రతిభావంతులకు ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జోనల్ కార్యదర్శి ఎండీ ఖాజా, పీడీ గాంగ్యానాయక్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

దోమ: అంబులెన్స్‌లో ఓ మహిళ ప్రసవించింది. మండల పరిధిలోని దొంగ ఎన్కెపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ అనూషకు గురువారం పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 అంబులెన్స్‌లో అనూషను పరిగి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో 108లోనే ప్రసవించింది. దీంతో పుట్టిన శిశువు, తల్లి ఆరోగ్యంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు.



ఉద్యమ ఆకాంక్షలు నెరవేరే వరకు టీజేఏసీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని టీజేఏసీ తాలూకా అధ్యక్షుడు అంగడిరైచూర్‌కిష్టప్ప అన్నారు. గురువారం మండల పరిధిలోని బాలంపేట్ గ్రామంలో టీజేఏసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ చైర్మెన్‌గా ఆనంద్, చైర్మెన్‌గా చంద్రప్ప, కన్వీనర్‌గా ప్రభాకర్‌గౌడ్, కో ఆర్డినేటర్‌గా శ్రీకాంత్‌తో పాటు శ్రీనివాస్, బాల్‌రాజ్, రాజును ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, ప్రవీణ్‌కుమార్, పులేంధర్‌గౌడ్ పాల్గొన్నారు. (దౌల్తాబాద్)

ఈత మొక్కల పెంపకంలో ప్రోత్సాహం కరువు

● మొక్కల సంరక్షకులకు అందని డబ్బులు

● అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

కొడంగల్: స్వచ్ఛమైన ఈత కల్లును తయారు చేసేందుకు ఉపయోగపడే ఈత చెట్లను పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. స్థానిక గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణ శివారులోని 3 ఎకరాల 11 గుంటల పొలంలో 2015లో ఉపాధిహామీ ద్వారా 3వేల ఈత మొక్కలను నాటారు. మొక్కలను సంరక్షించకపోవడంతో పూర్తిగా ఎండిపోయాయి. తిరగి మరోమారు 2500 ఈత మొక్కలను నాటి పరిరక్షణ కోసం 4 బోర్లను వేశారు. అందులో ఒక బోరులో మాత్రమే నీరు రావడంతో ఏడాది పాటుగా బోరు ద్వారా ఈత మొక్కలకు నీరందిస్తూ సంఘం ఆధ్వర్యంలో సంరక్షణ చేపడుతున్నారు. కానీ ప్రభుత్వం నుంచి మొక్కలను సంరక్షించేందుకు అందించే డబ్బులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కల రక్షణ కోసం ఫినిషింగ్‌తో పాటు బోరు వేసి సంరక్షణ కోసం నిధులు అందిస్తామని చెబుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు వాపోతున్నారు. నాటిన మొక్కలను ఏడాదిపాటుగా సంరక్షించినా అందుకు సంబంధించిన డబ్బులు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి పర్యటనలో సైతం జూపల్లి దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిందని వివరించారు. ప్రస్తుతం తిరిగి ఉపాధిహామీ పథకంలో గుంతలు తీయడం జరుగుతున్నా వాటి సంరక్షణ కోసం పట్టించుకో లేకపోతున్నారన్నారు. ఈత మొక్కలను సంరక్షించేందుకు అవసరపడే డబ్బులను చెల్లిస్తూ డ్రిప్‌ను మంజూర్ చేయాలని కోరుతున్నారు. మొక్కల సంరక్షణలో ఇప్పటి వరకు దాదాపు రూ.4 లక్షలకుపైగా ఖర్చు చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం అందలేదంటున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులకు వివరించినా అందించలేకపోతున్నారన్నారు.



గుంతలు తీస్తున్న ఉపాధి కూలీలు

'బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి'



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్

కొడంగల్: బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలలు కనిపిస్తే 1098కి డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు బాలలకు రక్షణ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఒంటరిగా ఉన్నా, తప్పిపోయిన, వదిలిపెట్టిన, అనాథ బాలలు కనిపిస్తే, ఆశ్రయం అవసరమైన బాలలు, పనులు చేస్తున్న బాలలను చూసిన సమయంలో 1098 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో చైల్డ్ లైన్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్: ప్రభుత్వం పెళ్లీడు కానుకగా అందించే కళ్యాణలక్ష్మీ చెక్కులను గురువారం తహసీల్దార్ సూర్యనారాయణరావు అందించారు. మండలంలోని సురయిపల్లికి చెందిన లబ్ధిదారురాలు వీరమ్మకు రూ.51 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో మానసికోల్లాసం'

కొడంగల్: విద్యాభివృద్ధితో పాటు క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని హైవే పోలీస్‌స్టేషన్ ఎస్సై మల్లారెడ్డి అన్నారు. మండల స్థాయి స్కూల్ గేమ్స్ వాలీ బాల్ సెలక్షన్‌ను గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. అందులో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లారెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణిస్తూ ఈ ప్రాంతానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణజ్యోతి, మండల ఎస్‌జీఎఫ్ కార్య నిర్వహణ అధికారి రమేశ్‌బాబు, పీఈటీలు గాయత్రి, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ఎస్ఐ

'విద్యుత్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

కొడంగల్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సచంద్రయ్య, రాము, అజర్, లక్ష్మణ్ తదితరులు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరిస్తూ ఉద్యోగ భద్రతను కల్పించాలని స్థానిక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని డీఈ సత్యనారాయణరావుకు అందించారు. ఈ సందర్భంగా ఆనంద్, రమేశ్, శ్రీకాంత్, మొగులప్ప, భీమయ్య ఉన్నారు.



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పారిశుధ్య పనుల్లో సర్పంచ్



కొడంగల్ రూరల్: ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా పారిశుధ్య కార్మికులు అందుబాటులో లేకపోవడంతో సర్పంచ్ స్వయంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో సైడ్ డ్రైనేజీలో మురుగు నీరు చేరి అస్తవ్యస్తంగా మారడంతో గురువారం సర్పంచ్ మొగులప్ప మురుగు కాల్వల్లో చెత్త, చెదారంను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా గ్రామంలో తాగునీటి పైపులైన్ లీకేజీలు, నూతన కనెక్షన్‌లను సైతం తానే స్వయంగా చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

భూ సమస్యల పరిష్కారం కోసం రైతు సమగ్ర సర్వే

బొంరాస్‌పేట్: ప్రతి నిత్యం రైతులు భూ సంబంధిత సమస్యలపై కార్యాలయాల చుట్టు తిరగకుండా ప్రభుత్వం రైతు సమగ్ర సర్వేతో ముందుకు వస్తుందని తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల మహిళా సమాఖ్య ఆవరణలో జరిగిన మండల రైతు సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టు తిరగకుండా నూతన విధానంతో ప్రభుత్వం ముందుకు వస్తున్నట్లు తెలిపారు. రైతుల దగ్గరికి సర్వే అధికారులు వచ్చిన సమయంలో వారికి సహకరించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సమగ్ర సర్వే అనంతరం అందించే కొత్త పాస్ పుస్తకాలతో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సమావేశంలో పశువైద్యాధికారిణి జోష్న, మండల రైతు సమాఖ్య ప్రతినిధులు కిష్టయ్య, ప్రకాశం, నాగభూషణం, రామయ్య, వెంకటయ్య, అంజిలయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

కొడంగల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేపట్టారు. మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎస్‌ఎంసీ చైర్మెన్ కృష్ణయ్య విద్యార్థులకు దుస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఫిజియోథెరపి సద్వినియోగం చేసుకోవాలి'

కొడంగల్‌రూరల్: ప్రభుత్వం వికలాంగులకు నిర్వహిస్తున్న ఫిజియోథెరఫి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఫిజియోథెరఫిస్టు మల్లేశ్ అన్నారు. గురువారం భవిత విలీన విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరఫి శిబిరంలో 15 మంది మానసిక వికలాంగ చిన్నారులకు ఫిజియోథెరఫి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు ఫిజియోథెరఫి శిబిరంలో చికిత్సలు చేసిన విధంగా ఇంటి దగ్గర వారితో చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు, ఐఈఆర్‌టీలు సరళ, సునిత తదితరులు ఉన్నారు.

'తల్లిపాలు బిడ్డకు అందించడం శ్రేయస్కరం'

కొడంగల్: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు అందించడం అమృతంతో సమానమని అంగన్‌వాడీ కార్యకర్తలు అంజమ్మ తదితరులు వివరించారు. గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సమావేశంలో తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపారు. పుట్టిన బిడ్డకు పాలు అందించడం శ్రేయస్కరమని సూచించారు. ముర్రుపాలును అందించడంతో చిన్నారులకు రోగ నిరోధక శక్తి వస్తుందన్నారు.

బొంరాస్‌పేట్‌లో డిజిటల్ పాఠాలు ప్రారంభం

బొంరాస్‌పేట్: పాఠశాలకు క్యాన్ టెక్నికల్ రిప్రజెంటివ్ స్వచ్ఛంద సంస్థ వారు అందించిన డిజిటల్ సామాగ్రితో గురువారం మండల పరిధిలోని రేగడి మైలారం పాఠశాలలో డిజిటల్ పాఠాలను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు మల్లికార్జున్ డిజిటల్ పాఠాలు ప్రారంభించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనితబాయి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



'ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోండి'

కొడంగల్‌రూరల్: ఎస్సీ కార్పొరేషన్ కింద 2017-18 సంవత్సరానికిగాను అర్హులైన నిరుద్యోగులు బ్యాంకు లింకేజీ ద్వారా సబ్సీడి రుణాలను పొందేందుకు ఈ నెల 15 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని ప్రింట్ కాపీలను ఎంపీడీఓ కార్యాలయంలో అందించాలని తెలిపారు.

మదన్‌పల్లిలో వరుణయాగం

వికారాబాద్ అర్బన్ : ముఖం చాటేసిన వరుణిని రాక కోసం గ్రామీణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒకవైపు వర్షాలు పడకపోవడం మరోవైపు పంటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వికారాబాద్ మండల పరిధిలోని మదన్‌పల్లి గ్రామంలో మహిళలు వర్షాలు కురువాలని కప్పలకు పెళ్లి చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఐదు రోజులపాటు పూజలు చేసిన అనంతరం పెద్ద ఎత్తున గంగా దేవికి, వరుణ దేవుడికి బోనాలతో ఊరేగింపు నిర్వహించనున్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నిఖితారెడ్డి

మిజిల్స్, రుబెల్లా కార్యక్రమాన్ని
విజయవంతం చేయండి
ఎంపీపీ నిఖితారెడ్డి

మోమిన్‌పేట : రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న చిన్నారులకు వ్యాధులు సోకకుండా వ్యాక్సినేషన్ అందిస్తున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీపీ నిఖితారెడ్డి కోరారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు మిజిల్స్, రుబెల్లా కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారులకు, గర్భిణీలకు మిజిల్స్, రుబెల్లా వ్యాధులు సోకకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం ద్వారా టీకాలు వేయిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై వ్యాధులు సోకకుండా వ్యాక్సినేషన్‌ను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మమ్మ, సూపరింటెండెంట్ శాంత, మండల వైద్యాధికారులు జ్యోతి, అబ్దుల్లా, చంద్రశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సుకు స్పందన కరువు

మిజిల్స్, రుబెల్లా కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించడానికి నిర్వహించిన అవగాహన సదస్సుకు ప్రజాప్రతినిధుల నుంచి స్పందన కరువయ్యింది. ఈ అవగాహన సదస్సుకు కేవలం ఒక ఎంపీటీసీ, పలువురు సర్పంచులే రావడం చర్చనీయాంశంగా మారింది.

టీకాను ప్రతి పిల్లవాడికి వేయాలి..

వికారాబాద్ అర్బన్ : రుబెల్లా టీకాను ప్రతి పిల్లవాడికి వేయించేలా చూడాలని వికారాబాద్ అర్బన్ ఇన్‌చార్జి డాక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని న్యూ నాగార్జున పాఠశాలలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బందికి రుబెల్లా, మిజిల్స్ టీకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపాలిటీలో 13000మంది చిన్నారులు ఉన్నట్లు తెలుస్తుందన్నారు. వారినందరిని గుర్తించి రుబెల్లా టీకాలు వేయిస్తామన్నారు. ఇప్పటికే టీకాలు ఇచ్చే వారికి మూడుసార్లు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, ఆగస్టు 17వరకు మరో రెండుసార్లు మొత్తం ఐదుసార్లు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ రామారావుజోషి, స్కూల్ ప్రిన్సిపాల్ బాబురావు, వైద్య సిబ్బంది రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలానికి 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

బంట్వారం : బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో ఉన్న 18 గ్రామ పంచాయతీలకు గాను 2017-18 సంవత్సరానికి గాను 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయని ఈవోపీఆర్డీ లక్ష్మినారాయణ చెప్పారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బంట్వారం గ్రామానికి రూ.7,27,106, బార్వాద్‌కు రూ.5,53,986, బొపునారం రూ.3,96,000, ఎన్నారం రూ.3,95,378, బీరోల్‌కు రూ.1,66,071, ఎన్కెపల్లికి రూ.1,53,632, కంకణాలపల్లికి రూ.1,80,170, కరీంపూర్ రూ.1,44,924, కొత్తపల్లి రూ.2,76,371, మాలసోమారం రూ.1,81,621, మోత్కుపల్లికి రూ.4,29,558, నాగసాన్‌పల్లికి రూ.2,52,321, రాంపూర్ రూ.2,81,554, రొంపల్లికి రూ.5,90,890, సల్బత్తాపూర్‌కు రూ.4,14,453, తొర్మామిడికి రూ.11,97,331, యాచారం రూ.2,72,017, జిన్నారం రూ.2,61,443, కోట్‌పల్లికి రూ.11,38,449లు మొత్తం రూ.80,13,305 నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. నిధులను సమస్యలు పరిష్కరించేందుకు వాడుకోవాలన్నారు. అక్రమాలకుపాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎండుతున్న 'హరితం'

- పట్టించుకోని అధికారులు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

మర్పల్లి : ఓ వైపు ప్రభుత్వం మరో వైపు జిల్లా అధికారులు హరిహారం కార్యక్రమం పటిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశాలతో పాటు సూచనలు ఇస్తున్న కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో ఈ కార్యక్రమం నీరుగారిపోతోంది. దీనికి ఫలితం మొక్కలు నాటకుండానే ఎండుముఖం పడుతున్నాయి. మర్పల్లి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో 40వేల మొక్కలు నాటాలని ఆదేశించారు. మొత్తం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పరిసరాలతోపాటు పాఠశాలలు, రైతుల పొలాల్లో 7లక్షల మొక్కలు నాటాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయి. అధికార వత్తిడిలకు కిందిస్థాయి



ఎండుముఖం పట్టిన టేకు మొక్కలు

సిబ్బంది లక్ష్యం పూర్తి చేయాలని రైతులకు మొక్కలను అప్పజెప్పి వారి లక్ష్యం మేరకు వారు నమోదు చేసుకుంటున్నారు. మొక్కలు తీసుకెళ్లిన రైతులు పొలాల్లో మొక్కలు నాటుతున్నారా లేదా నాటిన మొక్కలు బతుకుతున్నాయా లేదా అని అధికారులు గ్రహించకపోవడంతో హరితహారం నీరుగారిపోతున్నది. మండలంలోని కొన్ని గ్రామాల్లోని రైతులకు, ఉపాధిహామీ సిబ్బంది టేకు మొక్కలు అప్పగించడంతో వారు ఆ మొక్కలను తీసుకెళ్లి పొలాల గట్లపై ఉంచడంతో ఆ మొక్కలు నాటకముందే ఎండుముఖం పట్టి వృథాగా దర్శనమిస్తున్నాయి. గత ఏడాదిలో కొన్ని ప్రభుత్వ భూముల్లో నాటేందుకు తెచ్చిన మొక్కలు వృథాగా పడి ఉండి ఇప్పటికీ దర్శనమివ్వడం విడ్డూరం, ఇప్పటికైన అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పంపిణీ చేసిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పద్ధతిగా మధ్యాహ్న భోజనం



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జి జిల్లా విద్యాధికారి అనంతచారి

- జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు శిక్షణ
- 6న అన్ని మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు
- జిల్లా ఇంచార్జి విద్యాధికారి అనంతచారి

అనంతగిరి : ఇక పద్ధతిగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం జరుగుతుందని జిల్లా ఇంచార్జి విద్యాధికారి అనంతచారి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణపై మండల విద్యాధికారులకు, కుక్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిసెఫ్, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఎంపికచేసిన ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చారన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందినవారు మండలాల విద్యాధికారులు, కుక్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 6న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మధ్యాహ్న భోజన కాంట్రాక్టర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమాల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణపై అవగాహన కల్పించనున్నారన్నారు. అదే విధంగా భోజనం వండే కాంట్రాక్టర్లు ఎలా వండాలి ఎలా వండితే నాణ్యత పాటిస్తారనే విషయాలను వీడియోలో ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు బాలాజీ, రిసోర్స్‌పర్సన్ మృత్యుంజయస్వామి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
ఏఎస్ఐ స్వామిదాస్

మోమిన్‌పేట : సమాజంలో ప్రతి జీవికి జీవనాధారాన్ని అందిస్తున్న మొక్కను జీవనాధారంగా భావించాలని మోమిన్‌పేట పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ స్వామిదాస్ సూచించారు. గురువారం మండలంలోని మేకవనంపల్లి, చంద్రాయణ్‌పల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో హరితహారంలో భాగంగా పోలీసులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలు నాటడం సమాజానికి శ్రేయస్కరమన్నారు. మానవ మనుగడకు జీవనాధారమైన మొక్కలు నాటడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మేకవనంపల్లి సర్పంచ్ శంకర్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చంద్రాయణ్‌పల్లిలో మొక్కలు నాటుతున్న పోలీసులు

కోట్‌పల్లిలో...

కోట్‌పల్లి(బంట్వారం) : ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోట్‌పల్లి ఎస్ఐ ఏడుకొండలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎన్నారం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు లోవ లక్ష్మి, గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రెవెన్యూ సదస్సులతోనే సమస్యల పరిష్కారం'

కోట్‌పల్లి(బంట్వారం) : రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారమవుతాయని ఎన్నారం సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎన్నారం గ్రామంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ అధికారులు ఏకంగా గ్రామానికి వచ్చి సమస్యలు పరిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటే త్వరగా సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీపాల్, వీఆర్వో పాల్గొన్నారు.

రూ.35కోట్లతో మన్నెకుంచెల
చెరువు నిర్మాణం
సుకుమార్, ఇరిగేషన్ ఏఈ, ధారూరు



ధారూరు : మండలంలోని నాగారం వద్ద కొత్తగా నిర్మించే మన్నెకుంచెల చెరువు నిర్మాణం కోసం రూ.35కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఇరిగేషన్ ఏఈ సుకుమార్ ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర : ధారూరు మండలంలో నాగారం వద్ద కొత్తగా మన్నెకుంచెల చెరువు నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయా ?

జ : నాగారం వద్ద కొత్తగా నిర్మించనున్న మన్నెకుంచెల చెరువు నిర్మాణానికి రూ.35కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. ఆర్థిక విభాగంలో ఉంది. ఇంకా మంజూరు కాలేదు.

ప్ర : మన్నెకుంచెల చెరువు ఎన్ని ఎకరాల ఆయకట్టుకు నీరందించవచ్చు. ఎంత భూసేకరణ అవసరం ?

జ : ఈ చెరువు నిర్మిస్తే 1800 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. ఈ చెరువుకు 500 ఎకరాల భూసేకరణ అవసరమవుతుంది. 250 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా మరో 250 ఎకరాల వరకు పట్టాదారుల భూమి అవసరమవుతుంది.

ప్ర : ఈ చెరువు కింద ఏఏ గ్రామాలకు సాగునీరు అందుతుంది ?

జ : ధారూరు మండలం మైలారం, దోర్నాల్, నాగారంతోపాటు, యాలాల మండలం రాస్నం గ్రామం వరకు సాగు నీరు అందించవచ్చు.

పెండ్లిమడుగులో రక్త పరీక్షలు

వికారాబాద్ అర్బన్ : యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో గురువారం పెండ్లిమడుగు గ్రామంలో గ్రామస్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్త నమూనాలను పరీక్షించి వారి గ్రూపు వివరాలను గ్రామస్థులకు తెలియజేసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాలుష్యరహిత పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి

● టీఎస్ఐఐసీ లిమిటెడ్ జోనల్ మేనేజర్ వినోద్‌కుమార్

వికారాబాద్ అర్బన్: కాలుష్య రహిత పరిశ్రమలు ప్రారంభించేందుకు ఆసక్తి కలిగిన పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకోవాలని టీఎస్ఐఐసీ లిమిటెడ్ సైబరాబాద్ జోనల్ మేనేజర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శివారెడ్డిపేట పారిశ్రామికవాడలో ఏడు ప్లాట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన వివరించారు. రాకంచర్ల పారిశ్రామికవాడలో స్టీల్ రీ రోలింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వీలుగా 40 ఖాళీ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న స్టీల్ రీ రోలింగ్ పరిశ్రమలు ఇక్కడకు తరలించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇక్కడ వసతులు ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు.

నాడు బలిదానాలకు కారకులు కాంగ్రెస్సే

● టీఎస్ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ నాగేందర్‌గౌడ్

అనంతగిరి: నాడు తెలంగాణ ఇవ్వకుండా విద్యార్థుల బలిదానాలకు కారకులు అయ్యింది కాంగ్రెస్ నాయకులేనని, ఇప్పుడు ప్రాజెక్టులను, ఉద్యోగాలను రాకుండా కేసులు వేసి అడ్డుకుంటున్నది కాంగ్రెస్ నాయకులేనని రాష్ట్ర విద్యామౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ జి.నాగేందర్‌గౌడ్ అన్నారు. గురువారం వికారాబాద్‌కు వచ్చిన ఆయన ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందిరాగాంధీ హత్య సమయంలో సిక్కులను ఊచకోత కోసింది కాంగ్రెస్ నాయకులేనని, రాజీవ్ గాంధీ మరణించిన సమయంలో హైదరాబాద్‌లో మారణహోమం సృష్టించింది కాంగ్రెస్ నాయకులేనని ఆయన ఆరోపించారు. అపుడు కేసులు పెట్టలేదా అని ప్రశ్నించారు. నేరెళ్ల ఘటనలో చట్టం తన పని తాను చేసుకుపోయిందన్నారు. అనవసరంగా కేటీఆర్ స్వంత నియోజకవర్గం కావడం మూలంగా ఆయనను దీంట్లోకి లాగుతున్నారని ఆయన ఆరోపించారు. అక్కడ జరిగిన ఘటనలు దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆర్.నర్సిములు, వీరుపాక్షి, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఎదురుచూపులు

● ఉత్తర్వులు లేవని చెల్లింపుల నిలిపివేత



జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

దేవుడు కరుణించినా పూజారి కరుణించడం లేదన్న చందంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి నెలకొంది. ఏప్రిల్, మే కు సంబంధించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేందుకు నిధులు విడుదలైనా వేతనాలకు నోచుకోవడం లేదు. పొడిగింపు ఉత్తర్వులు లేవనే సాకుతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనం చెల్లించడానికి నిరాకరిస్తున్నట్లు తెలిసింది. వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలో ప్రస్తుతం 15 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో లైబ్రేరియన్లు 7, రికార్డు అసిస్టెంట్లు 3, హెల్పర్లు 5 మంది ఉన్నారు. సాధారణంగా వీరి సేవలను ప్రతి ఏటా పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలి. అయితే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సకాలంలో జారీ చేయకపోవడం వల్ల అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. 2014, జూలై ఒకటో నుంచి 2017, మార్చి 31 వరకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను పొడిగిస్తున్నట్లు గతేడాది మే 9న విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను మార్చి 31 వరకు పొడిగించిన ప్రభుత్వం తదుపరి పొడిగింపు గురించి ఆ ఉత్తర్వుల్లో ప్రస్తావన తీసుకురాలేదు. దీంతో తదుపరి పొడిగింపు ఉత్తర్వులు లేని కారణంగా వేతనాలు చెల్లించడానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు నిరాకరిస్తున్నారని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వాపోతున్నారు. 2014, జూలై ఒకటో తేదీ నుంచి ఎలాంటి పొడిగింపు ఉత్తర్వులు లేకుండా విధులు నిర్వహిస్తూ వచ్చిన తమకు ఇంత కాలం వేతనం చెల్లించిన అధికారులు ఇప్పుడు పొడిగింపు ఉత్తర్వులు లేవనే సాకుతో ఏప్రిల్, మే వేతనాలు చెల్లించకుండా నిలిపివేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న తమకు లేనిపోని కొర్రీలతో వేతనం నిలిపివేయడం సమంజసం కాదని వారు పేర్కొంటున్నారు. తమకు నెలనెలా వేతనాలు చెల్లించేలా అదికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

రైతులకు ఆహ్వానం

- జిల్లా నుంచి వంద మంది రైతుల ఎంపిక
- ప్రగతి భవన్ వేదికగా త్వరలో సమావేశం
- రైతు సమస్యలు, ప్రభుత్వ పథకాలపై చర్చ
- పెట్టుబడి ప్రోత్సాహకంపై సలహాలు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

రైతు సమస్యలు, పెట్టుబడి ప్రోత్సాహకంపై చర్చించేందుకు జిల్లాకు చెందిన రైతులు సీఎం కేసీఆర్‌తో భేటీ కానున్నారు. క్లస్టర్‌కో రైతు వంతున జిల్లా నుంచి ఎంపిక చేసిన వంద మంది రైతులు సీఎంతో ముఖాముఖిగా మాట్లాడనున్నారు. రైతు ప్రోత్సాహకం ప్రకటించిన ప్రభుత్వం ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందించేందుకు రైతుల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ఒక్కో జిల్లా నుంచి వంద మంది రైతులతో ముఖాముఖి సమావేశం కావాలని నిర్ణయించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఏడాదికి ఎకరాకు రూ.8 వేల ఆర్థిక సహాయంపై రైతులు ఏమనుకుంటున్నారనే విషయాన్ని సీఎం కేసీఆర్ ప్రత్యక్షంగా తెలుసుకోనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.. సబ్సిడీ విత్తనాలు, పంట రుణాలు, వ్యవసాయ యంత్రాల పంపిణీ, వర్షాభావ పరిస్థితులు, వేసిన పంటల తీరు, పెట్టుబడుల కోసం పడుతున్న ఇబ్బందుల గురించి ఆయన రైతులతో ముచ్చటించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన రైతులతో ముఖాముఖిగా మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలో పదవ తరగతి చదివి ఆదర్శ వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాను పంపించాలన్న వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా నుంచి వంద మంది రైతులను ఎంపిక చేశారు. ఇటీవల నిర్వహించిన రైతు సమగ్ర సర్వే ప్రకారం జిల్లాలో మొత్తం 1,72,909 రైతులు ఉన్నారు. 5,16,309 ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ భూములు ఉండగా, వాటిలో 5,03,105 ఎకరాల విస్తీర్ణం పంటల సాగుకు ఉపయోగపడే భూములు ఉన్నాయని గుర్తించారు. 13,204 ఎకరాలు మాత్రం పంటల సాగుకు ఉపయోగపడని భూములుగా నమోదయ్యాయి. జిల్లాలో 99 వ్యవసాయ క్లస్టర్ల నుంచి ఎంపిక చేసిన రైతుల వివరాలను వ్యవసాయ కమిషనరేట్‌కు, సీఎంవో కార్యాలయానికి పంపించారు. ఆధునిక వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులకు ఈ ఎంపికలో ప్రాధాన్యత ఇచ్చారు.

రైతులతో సీఎం ముఖాముఖి ..

పంటల సాగులో రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలు తీరును సీఎం కేసీఆర్ తెలుసుకోనున్నారు. పంటల సాగులో ఎదురవుతున్న కష్టాలను స్వయంగా తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు. దుక్కి దున్నినప్పటి నుంచి పండించిన పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించి చేతికి డబ్బులు అందేంత వరకు రైతులకు వ్యవసాయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయనేది ఆయన స్వయంగా తెలుసుకోనున్నారు. రైతులకు ఎదురవుతున్న కష్టనష్టాలను తెలుసుకోవడమే కాకుండా ఏ విధంగా రైతులకు భరోసా కల్పించి ఆదుకోవాలనే విషయమై నిర్ణయాలు తీసుకునేందుకు సీఎం కేసీఆర్ రైతులతో మాట్లాడాలని నిర్ణయించారు. ప్రతి ఏటా జిల్లాలో చోటు చేసుకుంటున్న రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న కారణాలు, రైతు ఆత్మహత్యల నివారణకు ఎలాంటి పరిష్కార చర్యలు తీసుకోవాలనే అంశాలపై రైతుల మనోగతాన్ని తెలుసుకోనున్నారు. ఎరువులు, వ్యవసాయ పెట్టుబడులు, విత్తనాలు, పంట రుణాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, మార్కెట్ సదుపాయం, గిట్టుబాటు ధరలు తదితర అంశాలపైన రైతులతో చర్చించనున్నారు. సాగునీటి పారుదల వనరులను మెరుగు పరిచేందుకు మిషన్ కాకతీయ కింద ఎలాంటి సత్ఫలితాలు పొందుతున్నారనేది కూడా వారి మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉంది. అంతే కాకుండా వ్యవసాయానికి 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి సీఎం కేసీఆర్ వారితో చర్చించనున్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి పంటల సాగుకు పెట్టుబడుల రూపంలో ఎకరాకు రూ.4 వేల వంతున ఖరీఫ్, రబీ పంటల సీజన్‌లలో రైతులకు నగదు ప్రోత్సాహకం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ పథకంతో పాటు రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి రూతులకు వివరించే అవకాశం ఉంది. రైతాంగం ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు అవసరమైన సూచనలు, సలహాలు తెలియజేయాలని సీఎం కేసీఆర్ వారికి సూచించనున్నారు.

జిల్లా నుంచి 100 మంది రైతులు ....

త్వరలో సీఎం కేసీఆర్‌తో జరగనున్న ముఖాముఖి సమావేశానికి జిల్లా నుంచి వంద మంది రైతులు హాజరు కాబోతున్నారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో జరగనున్న ఈ సమావేశానికి జిల్లాలోని 18 మండలాల నుంచి రైతులు హాజరు కానున్నారు. సీఎంతో జరిగే సమావేశానికి ప్రతి మండలం నుంచి అయిదు మంది రైతులను ఎంపిక చేయగా, వికారాబాద్, తాండూరు మండలాల నుంచి మాత్రం పది మంది రైతులను ఎంపిక చేశారు.

రెవెన్యూ రికార్డులు సరిచేయాలి

● కలెక్టర్ దివ్యదేవరాజన్

వికారాబాద్ అర్బన్: జిల్లాలోని రెవెన్యూ రికార్డులను సరిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివ్య దేవరాజన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం రికార్డుల పరిష్కారంపైన కలెక్టరేట్‌లో వికారాబాద్ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వీఆర్‌వోలతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాల్లో వీఆర్‌వోలు ఇంటింటికి వెళ్లి రైతుల భూముల వివరాలను తెలుసుకొని వారి అంగీకారంతో రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. మృతిచెందిన పట్టాదారు పేరిట ఉన్న భూములను వారి వారసులపై మార్పు చేయాలని అన్నారు. రికార్డుల్లో తప్పుగా నమోదైన రైతుల పేర్లను సరి చేయాలని ఆదేశించారు. పహణీ, వెబ్ పహణీలో కూడా ఒకే విధంగా ఉండేలా సరిచేయాలని ఆమె సూచించారు. భూములు విక్రయించిన వారి పేర్ల స్థానంలో వాటిని కొనుగోలు చేసిన వారి వివరాలను నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వేయర్ల కొరత నెలకొన్నందున లైసెన్స్ సర్వేయర్ల సేవలు వినియోగించుకునే విషయాన్ని పరిశీలిస్తామని ఆమె చెప్పారు. అధికారులు రికార్డులను సమగ్రంగా పరిశీలించి నిజమైన పేద రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. భూ సమస్యలపై కింది స్థాయిలో పరిష్కారం కాని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సురేష్ పొద్దార్, డీఆర్‌వో సంధ్యారాణి, ఆర్డీవో విశ్వనాథం, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

'2019 ఎన్నికలే లక్ష్యంగా బీజేవైఎం ముందుకెళ్లాలి'



సమావేశంలో మాట్లాడుతున్న భరత్‌గౌడ్

తాండూరు: 2019 ఎన్నికలే లక్ష్యంగా బీజేవైఎం ముందుకెళ్లాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ మంటపంలో జిల్లా బీజేవైఎం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీజేపీని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో బీజేవైఎం కమిటీలు ఏర్పాటు కావాలని సూచించారు. బీజేపీ గెలుపుకు బీజేవైఎం నాంది పలకాలని సూచించారు. డ్రగ్స్ వాడకం కేవలం సినీ పరిశ్రమకే పరిమితం కాలేదని, అంతర్జాతీయ స్కూళ్లల్లో కూడా విస్తరించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం కేవలం సినీ పరిశ్రమపైనే దృష్టి పెట్టిందని, ఇంటర్‌నేషనల్ పాఠశాలలపై ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. డిగ్రీ ప్రవేశాలకు ఆన్‌లైన్ విధానం పెట్టి ఇబ్బందులకు గురి చేసిందని పేర్కొన్నారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, సమస్యలు ఏకరువు పెడుతున్నాయని పేర్కొన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వివేకనందారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన బీజేపీ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసుకోలేని దుస్థితి ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి వివేక్, రాష్ట్ర నాయకులు నర్సింహులు, బాల్‌రెడ్డి, పాండు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాన చౌరస్తాలో బీజేవైఎం కార్యకర్తలు డ్రగ్స్ మహమ్మారి దిష్టి బొమ్మను దహనం చేశారు.

'క్షేత్ర పర్యటనలు.. శిక్షణ శాస్త్రవేత్తలకు ఎంతో ఉపయోగం'



సమావేశంలో మాట్లాడుతున్న వీకేజే రావు

కేశంపేట: నూతన వ్యవసాయ శిక్షణ శాస్త్రవేత్తలకు క్షేత్ర పర్యటనలు ఎంతగానో ఉపయోగపడతాయని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ రాజేంద్రనగర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ వీకేజీ రావు అన్నారు. జాతీయ పరిశోధన మండలి నుంచి రాజేంద్రనగర్‌లో శిక్షణ పొందుతున్న వ్యవసాయ నూతన శాస్త్రవేత్తలు గురువారం కేశంపేట మండలం వేముల్‌నర్వలో క్షేత్ర పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా వేముల్‌నర్వ పంచాయతీ పరిధిలో ఉన్న బలిజరాళ్ల తండా, కంకరాళ్ల తండా, చౌదరిగూడెం, చింతకుంటపల్లిలలో శిక్షణ పొందుతున్న శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను వారు సాగుచేస్తున్న పైర్లను పరిశీలించారు. పది గ్రూపులుగా ఏర్పడిన శిక్షణ శాస్త్రవేత్తలు వివిధ అంశాల వారిగా నివేదికలు రూపొందించారు. కొందరు తహసీల్దార్ లావణ్యతో సమావేశమై మండలంలో ఉన్న భూముల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే సాగుకు అనుకూలమైన పొలాలు చిన్న, సన్నకారు రైతులు వారు సాగుచేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకున్నారు. ఎంపీడీవో పద్మజతో రైతుల జీవన స్థితిగతులపై తెలుసుకున్నారు. అనంతరం వేముల్‌నర్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు వీకేజే రావు శిక్షణ శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో ఉండే రైతుల స్థితిగతులను అంచనా వేయాలని సూచించారు. వనరుల లబ్ధి, వాటిని రైతులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. పరిశీలన అంశాలను క్లుప్తంగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శిక్షణ శాస్త్రవేత్తలు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర చంద్రయ్య, ఎంపీటీసీ పోరండ్ల పద్మమ్మ, మండల వ్యయమ్మ, గోపాల్‌నాయక్, నారం కోఆర్డినేటర్లు డాక్టర్ రంజిత్‌కుమార్, డాక్టర్ సూర్య రాథోడ్, కేహెచ్ రావు, పీసీ మీన, అలోక్‌కుమార్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ విజయ్, డాక్టర్ షేక్‌మీరా, డాక్టర్ బెజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇక్ఫాయ్ కళాశాలలో హరితహారం



మొక్కలు నాటుతున్న సీపీ సందీప్‌శాండిల్యా

శంకర్‌పల్లి: మొక్కలు నాటి పర్యావరణ హితానికి పాటు పడాలని సైబరాబాదు పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్యా పేర్కొన్నారు. దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలలో గురువారం జరిగిన హరితహార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కళాశాల ఉపకులపతి మహేందర్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు లేనిది మనిషి మనుగడ లేదని వివరించారు. రానురాను అడవులు అంతరించడం వల్ల పర్యావరణ సమతౌల్యం దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హరితహారం అనే బృహత్తర కార్యక్రమం ప్రవేశపెట్టిందని, ఈకార్యక్రమానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. పోలీసులు శాంతి భద్రతల నిర్వహణతో పాటుగా సామాజిక కార్యక్రమాలలో విరివిగా పాలుపంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, యువతీ యువకులు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాన్ని అధిగమించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో విద్యార్థులు పోలీసులకు సహకరించాలని కోరారు. అవాంచనీయ సంఘటనలు , రోడ్డు ప్రమాధాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అసాంఘీక సంఘటనల ను అనిచివేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో శంషాభాద్ డీసీపీ పద్మజారెడ్డి, చేవెళ్ల ఏసీపీ శృతకీర్తి, సీఐ గురవయ్య, ఎస్సైలు క్రాంతికుమార్, శ్రీధర్‌రెడ్డి, రవికుమార్, మోహన్‌రెడ్డి ఉన్నారు.

ఓఆర్ఆర్ చుట్టూ సైకిల్ ట్రాక్

- మంత్రి కేటీఆర్ ఆదేశాలతో కొత్త ప్రతిపాదనలు
- నార్సింగ్-కొల్లూరు మార్గంలో సైకిల్ ట్రాక్
- క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టిన హెచ్ఎండీఏ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహానగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్ది... ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందిన నగరాల నిలిపేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ ఎప్పటికప్పుడు సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. మహానగరానికి మణిహారంలా మారిన ఔటర్ రింగు రోడ్డు చుట్టూ అంతర్జాతీయ ప్రమాణాలతో సైకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నగరంలో వాయి కాలుష్యం తీవ్రమవుతోంది. శివారు ప్రాంతాలు సైతం కాలుష్యం బారిన పడుతున్నాయి. దీంతో సైక్లింగ్‌ను ప్రోత్సహించేలా హెచ్ఎండీఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఔటర్ చుట్టు సైకిల్ ట్రాక్‌లను మీటరు, రెండు మీటర్ల వెడల్పుతో సైకిల్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తారు. వాహనాలు రాకుండా డివైడర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సైకిల్ సవారితో కాలుష్యానికి కొంత మేరకు చెక్ పెట్టడమే కాకుండా ఊబకాయం నుంచి కొంతమేర ఉపశమనం పొందే అవకాశం ఉంది. ముఖ్యంగా ఐటి కారిడార్ అయిన మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలకు దగ్గరలో ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ మందికి ఈ సైకిల్ ట్రాక్‌ను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు. ఈ మేరకు ప్రాథమికంగా సైకిల్ ట్రాక్‌కు అనువుగా ఉండే ప్రాంతాన్ని గుర్తించారు. నార్సింగి నుంచి కొల్లూరు వరకు 12 కి.మీ పొడవునా ఓఆర్ఆర్ రెండు వైపులా మొత్తం 24 కి.మీ మేర సైకిల్ ట్రాక్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు. దీనికి సంబంధించి ఓఆర్ఆర్ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సైకిల్ ట్రాక్ నిర్మాణంపై కసరత్తు చేస్తున్నారు.



ఔటర్ రింగ్‌రోడ్డు

గతేడాదే ఆలోచన..

ఔటర్ రింగు రోడ్డు చుట్టూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని గతేడాది ఆలోచన చేశారు.ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హెచ్ఎండీ ఏకు వందల రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేశారు. ఇందులో భాగంగా ఔటర్ చుట్టూ సైకిల్ ట్రాక్‌ను నిర్మించాలని క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేశారు. సైక్లింగ్ పోటీలకు అనుగుణంగా, నిరంతరం సైకిళ్లను వినియోగించేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని భావించి నిధుల కొరత మూలంగా తాత్కాలికంగా ఆ ప్రతిపాదనను పక్కన పెట్టారు. తాజాగా మళ్లీ సైకిల్ ట్రాక్‌ను కొంద దూరమైనా నిర్మించాలని మంత్రి కేటీఆర్ ఇటీవల హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. ఈమేరకు హైదరాబాద్ గ్రోత్ కారిడార్ అధికారులు నార్సింగ్ నుంచి కొంపల్లి వరకు సైకిల్ ట్రాక్ ఏర్పాటు అనుకూలంగా ఉంటుందని గుర్తించారు. దీనికి అవసరమైన నిధులకు ఈసారి కొరత లేకపోవడంతో నిర్ణీత గడువులోగా సైకిల్ ట్రాక్‌ను నిర్మించాలే ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు.

ఈవెంట్లకు అనుకూలంగా..

హైదరాబాద్ మహానగరం చుట్టూ 158 కి.మీ మేర ఉన్న ఓఆర్ఆర్ చుట్టు ఒకేసారి సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేయడం కుదరని గతంలో నిర్వహించిన అధ్యయనంలో అధికారులు గుర్తించారు. ఐటీ కారిడార్‌కు దగ్గరలో ఉన్న ప్రాంతమైతే ఎంతో అనుకూలంగా ఉంటుందని, అక్కడ ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. ఇప్పటికే ఐటీ కారిడార్‌లో తరచూ వివిధ రకాల ఈవెంట్లను నిర్వహిస్తున్నారు. రాహ్‌గిరి పేరుతో రోడ్లపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేసి చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా వారంతంలో కార్యక్రమాలు నిర్వహించారు. అలాంటి కార్యక్రమాలకు వేదికగా ఓఆర్ఆర్‌కు ఇరువైపులా నార్సింగి నుంచి కొంపల్లి వరకు నిర్మించే సైకిల్ ట్రాక్‌లో నిర్వహిస్తే నగర వాసులకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ పరిశీలన తర్వాత నిర్మాణం పనులు ప్రారంభిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

పది రోజుల్లో ఫైనల్

- కొత్త కలెక్టరేట్‌పై సీఎం, సీఎస్‌దే తుది నిర్ణయం
- పరిశీలనలో పలు స్థలాలు
- ఔటర్‌కు సమీపంలో స్థలం ఎంపిక

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) కొత్త కలెక్టరేట్ ఎక్కడా? అనేది త్వరలో తేలిపోనుంది. వారం పది రోజుల్లో దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. కొత్త కలెక్టరేట్ ఏర్పాటు విషయంలో అధికార పార్టీ నేతలు రెండుగా చీలిపోయిన సంగతి తెలిసిందే. కలెక్టరేట్‌ను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలంటే తమ ప్రాంతంలో ఏర్పాటుచేయాలని నేతలు పట్టుబడుతున్న విషయం తెలిసిందే. మెజార్టీ నేతలు ఇటీవల సీఎస్ ఎస్పీసింగ్‌ను కలిసి రాజేంద్ర నగర్ పరిసర ప్రాంతాల్లో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందచేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నేతృత్వంలో చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సచివాలచంలో సీఎస్‌ను కలిశారు. కలెక్టరేట్ ఏర్పాటుకు శంషాబాద్ లేదా రాజేంద్రనగర్ అనుకూలమని ఈ రెండు ప్రాంతాల్లో ప్రధానరహదారులకు సమీపంలో ఎక్కడైనా కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు వీరంతా సంతకాలు చేసి సీఎస్‌కు లేఖ అందచేశారు. అయితే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తమ నియోజకవర్గ ప్రాంతాల్లో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ఎమ్మెల్యేలు తుక్కుగూడ, లేదా బొంగులూరు ప్రాంతాల్లో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని పట్టుబడుతున్నారు. దీంతో ఈ పంచాయతీ మళ్లీ సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లింది. వారం పది రోజుల్లో దీనిపై స్పషత వస్తుందని ఉన్నతాధికారవర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే రాజేంద్ర నగర్ బుద్వేల్‌తో పాటు బెంగుళూరు హైవేకు ఆనుకుని ఉన్న ఔషధ మొక్కల పెంపకం కేంద్రం, మామిడిపల్లి, తుక్కుగూడ, రావిర్యాల రైస్ హబ్ కేంద్ర స్థలాలు ప్రభుత్వ పరిశీనలలో ఉన్నాయి.

తాగునీటి కోసం మేడిపల్లి వాసుల ఆందోళన



ధర్నా చేస్తున్న మేడిపల్లి వాసులు

యాచారం : తాగునీటి ఎద్దడి తీర్చాలని కోరుతూ రంగారెడ్డిజిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామస్థులు గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. సీఐతో సర్పంచ్ వాగ్వివాదం చేసుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడిపల్లిలో బొడ్రాయి పండగ చేయాలని గురువారం గ్రామపెద్దలు గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో చర్చించారు. తాగునీరు లేక జనం తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. వచ్చే ఏడాది చేసుకుందాం, తొందరేమొచ్చిందని కొంతమంది గ్రామపెద్దలు తీర్మానించారు. తాగునీటి సమస్య తీర్చడం కోసం అధికారులతో మాట్లాడి తీర్చుకుందామని సర్పంచ్ గ్రామస్థులకు వివరించారు. నజ్దిక్‌సింగారంలో గొర్రెల పంపిణీకి ఎమ్మెల్యే వస్తున్నట్లు సర్పంచ్‌కు సమాచారమందింది. నజ్దిక్‌సింగారం వెళ్లకుండా ఎమ్మెల్యేను అడ్డుకోవడం కోసం ఖాళీ బిందెలతో సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైటాయించారు. ఎమ్మెల్యే వస్తున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని సీఐ చంద్రకుమార్ సర్పంచ్ బాషకు వివరించారు. పక్కన కూర్చొని మాట్లాడితే సమస్య తీరుతుందని సీఐ చెప్పడంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగింది. నన్ను కొడతావా కొట్టు అంటూ సర్పంచ్ బాష సీఐతో వాదనకు దిగడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. నన్ను కొట్టినా సరే నాకు నీళ్లు ముఖ్యమని సర్పంచ్ సీఐతో వాదనపెట్టుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. ఎమ్మెల్యే వచ్చే సమయంలో సీఐ చంద్రకుమార్ సమయస్ఫూర్తితో కొంత మంది ఆందోళనకారులను పక్కకు తప్పించి ఎమ్మెల్యే వెళ్లడం కోసం దారి క్లియర్ చేశారు. ఇదిలా ఉండగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు మేడిపల్లి గ్రామానికి చెందిన 9మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని సీఐ ఆంధ్రజ్యోతితో చెప్పారు.

సర్పంచ్ తీరు దారుణం: ఎమ్మెల్యే

మేడిపల్లి గ్రామానికి జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డిని రప్పించి 40 లక్షల నిదులు ఇచ్చాం. టెండర్లు పిలిచి త్వరలో పనులు జరుగాతాయి. తాగునీటి కోసం తాను టాప్‌ప్రయార్టీగా నిధులు ఇస్తుంటే ఇదేంటి అని మేడిపల్లి ఘటనపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. పంచాయతీ నిధులు దేనికి ఖర్చు చేశారు. రోడ్డుపైకి వచ్చి లొల్లి చేస్తే నీళ్లొస్తాయా అంటూ అసహనం వ్యక్తం చేశారు. నీటి సమస్య ఉందని తనకు చెబితే తీరుస్తాననని ఎమ్మెల్యే చెప్పారు.

మున్సిపల్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ

తాండూరు: పట్టణం మల్‌రెడ్డిపల్లిలో గురువారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా బొట్టు-చెట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ ఇంటింటికి మొక్కను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ బొప్పి అంజలి, కమిషనర్ సంతోష్‌కుమార్, బీజేపీ నాయకుడుసురేష్ పాల్గొన్నారు.



25.88 కోట్లతో మిషన్ భగీరథ పనులు



మిషన్ భగీరథ కింద నిర్మిస్తున్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు మండలంలో వేగంగా కొనసాగుతున్నాయి. మండలంలోని ప్రతి ఇంటికి తాగునీటిని కల్పించేందుకు మిషన్ భగీరథ కింద రూ.25.88కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. చెనిగేష్‌పూర్ గ్రామంలో రూ.58.22లక్షలు, కోణాపూర్‌లో 30వేల లీటర్ల ట్యాంకు నిర్మాణానికి రూ.52.59లక్షలు, ఎల్మకన్నెలో 50వేల లీటర్ల ట్యాంకు కోసం రూ.58.37లక్షలు, కొత్లాపూర్‌లో రూ.20 వేల లీటర్ల ట్యాంకు నిర్మాణానికి 67.53లక్షలు, కోటబాస్పల్లిలో 80వేల లీటర్ల ట్యాంకు నిర్మాణానికి రూ.80.9లక్షలు, గుంతబాస్పల్లిలో 40వేల లీటర్ల ట్యాంకు నిర్మాణానికి రూ.55.45లక్షలు, మల్కాపూర్ లో రూ.1కోటి 49లక్షల 41వేలతో 1లక్షల లీటర్ల ట్యాంకుతోపాటు అదనంగా మరో 80వేల లీటర్ల ట్యాంకు నిర్మాణం, సంకిరెడ్డిపల్లిలో రూ.45.99 లక్షలతో ట్యాంకు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 20శాతం ట్యాంకు నిర్మాణ పనులు పూర్తయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అదే విధంగా 136కి.మీ మేరకు పైప్‌లైన్ నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభించే యోచనలో ఉన్నారు. ట్యాంకు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా జినుగుర్తి, గౌతాపూర్ గ్రామాల్లో ట్యాంకు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పైప్ లైన్ నిర్మాణం కోసం రోడ్డు పక్కన జేసీబీతో తవ్వకాలు జరిపారు. మరికొన్ని ప్రాంతాల్లో తవ్విన గుంతల్లో పైపులు అనుసంధాన పనులు కొనసాగుతున్నాయి. ట్యాంకుల నిర్మాణాల వద్ద పనులు నాణ్యతగా కొనసాగేలా పర్యవేక్షిస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం..



మిషన్ భగీరథ కింద ఆయా గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నాం. కాంట్రాక్టర్లు చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలు అందిస్తున్నాం. ఇంటింటికి తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు నాణ్యతతో చేపడుతున్నాం.

- శ్రీనివాస్, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్

టీఆర్ఎస్ మోసపూరిత పాలన సాగిస్తోంది

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్

బషీరాబాద్: తెలంగాణ సెంటిమెంట్‌తో గెలిచి ప్రజలను మోసం చేస్తూ పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ఎం.రమేష్ విమర్శించారు. గురువారం మండలంలోని కొత్లాపూర్, కొర్విచెడ్, అల్లాపూర్ తదితర గ్రామాల్లో మూడో రోజు మహరాజుల కుటుంబం ఐక్యత యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలు, గిరిజన తండాల్లో వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కుటుంబ సభ్యులు ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. కేసీఆర్ సీఎం సీటెక్కిన తర్వాత ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.లక్ష రుణమాఫీ వంటి వాగ్దానాలను పక్కకు పెట్టి మోసపూరిత పాలన కొనసాగిస్తున్నారన్నారు. 2019లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2లక్షల రైతు రుణమాఫీ ఒకేసారి చేస్తామన్నారు. అదే విధంగా మండల పరిధిలోని ఎక్మాయి గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు పోషమొళ్ల శామప్ప(45) కుటుంబసభ్యులను గురు వారం ఆయన పరామర్శించారు. ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎం.రోహిత్, మాజీ జడ్పీటీసీ ఎం.రాకేష్, నాయకులు ఎం.నరేష్, ధారాసింగ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పు, రామునాయక్, పార్టీ పట్టణాధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, ఎంపీటీసీ నరేష్‌చౌహాన్, నాయకులు రాజరత్నం, పర్వత్‌పల్లి గోపాల్‌రెడ్డి, శివ ప్రసాద్, పవన్‌ఠాగూర్, కృష్ణ, రాము, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మస్తాన్, ఉల్గప్ప, శ్రీను పాల్గొన్నారు.



కొర్విచెడ్‌గనిలో ప్రసంగిస్తున్న రమేష్

'చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి'

తాండూరు రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని మహిళ శిశు సంక్షేమ శాఖ వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల ఆర్గనైజర్ వీరమణి ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని కరన్‌కోట్, బెల్కటూర్ గ్రామాల్లో కొనసాగే అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో కార్యకర్తలు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం బాలామృతం, గుడ్లను అందజేశారు. సమీపంలోని కరన్‌కోట్ అంగన్‌వాడీ కేంద్రంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, చిన్నారులున్నారు.

పోస్టల్ రికరింగ్ డిపాజిట్లపై మహిళల ఆందోళన

బషీరాబాద్: పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్లు(ఆర్డీ) చేసుకుంటే మీ డబ్బులు తిరిగి తీసుకోవాలని గ్రామ బీపీఎం, పోస్టల్ సిబ్బంది చెబుతుండటంపై మండలంలోని మంతన్‌గౌడ్ మహిళలు పలువురు గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చిన బీపీఎం చెన్నారెడ్డిని రికరింగ్ డిపాజిట్లు తీసుకోవాలని పలువురు మహిళలు కోరగా, ప్రస్తుతం ఆన్‌లైన్ జరుగుతున్నందున డిపాజిట్ తీసుకోవడం లేదని చెప్పారు. సర్పంచ్ నీలమ్మ బీపీఎంను రికరింగ్ డిపాజిట్లపై ప్రశ్నించారు. నెలల తరబడి రికరింగ్ డిపాజిట్లు తీసుకోకపోతే ఎలా అంటూ మహిళలు బీపీఎంపై మండిపడ్డారు. దీంతో సర్పంచ్ రికరింగ్ డిపాజిట్లపై మహిళలకు ఒకటి రెండు రోజుల్లో స్పష్టత ఇవ్వాలని, లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన

పెద్దేముల్: తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని సర్పంచ్ పద్మమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలో గురువారం సర్పంచ్, అంగన్‌వాడి టీచర్స్ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని గర్భిణీలను గుర్తించి వారి ఇంటికి వెళ్లారు. గర్భిణీలు తీసుకుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు పుట్టిన బిడ్డకు తల్లిపాలే తాపాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దేముల్ అంగన్‌వాడి టీచర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'చైతన్యనగర్‌ను ఆదివాసి పంచాయతీగా ఏర్పాటుచేయాలి'

పెద్దేముల్: చైతన్యనగర్ గ్రామాన్ని ఆదివాసి గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేయాలని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజన్సీ మండల అధ్యక్షుడు అంజిలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని రేగొండి గ్రామపంచాయతీకి చైతన్యనగర్ ప్రస్థుతం అనుబంధ గ్రామంగా కొనసాగుతున్నదని చెప్పారు. ప్రభుత్వం చైతన్యనగర్‌ను ఆదివాసి పంచాయతీగా ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. మరే ఇతర తెగలను కలపకుండా ప్రత్యేకంగా చెంచులు కలిగిన చైతన్యనగర్‌ను పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

యాలాల: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జుల్ఫికర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలురు, బాలికల పాఠశాల లో, హరిజన వాడ పాఠశాల, గోవింద్‌రావుపేట్, దేవనూరు, గోరేపల్లి తదితర గ్రామాల్లో మొత్తం 9 పాఠశాలల్లో 375 మంది విద్యార్థులకు 1500 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో సుధాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ కోశాధికారి జహీర్‌అహ్మద్, ప్రతినిధులు మన్మోహన్‌సార్డా, వీరేందర్, దినేష్‌సింగ్ ఠాగూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేగొండిలో సామాజిక తనిఖీ

పెద్దేముల్: మండలంలోని రేగొండి గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ విజయ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో 74పనులకు గాను రూ.50 లక్షల 34వేల 161 పనులు జరిగినట్లు గుర్తించారు. అందులో కూలీల వేతనాలు రూ.47లక్షల75వేల248 కాగా వస్తు సామాగ్రి కోసం రూ2లక్షల 53వేల 768 ఖర్చు చేశారు. పనులపైన గ్రామస్థులతో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ సిబ్బంది పి.వీరబాబు, పీవో నర్సిములు, టీపి తిర్మలయ్య, ఉపాధిహామి పరిశీలకులు రషీద్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, కూలీలు, మేటీలు పాల్గొన్నారు.

'చైనా వస్తువులను బహిష్కరించాలి'

తాండూరు: చైనా వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఏబీవీపీ పట్టణాధ్యక్షుడు తారకాచారి కోరారు. గురువారం తాండూరు ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో స్వదేశీ జాగరణ మంచ్, ఏబీవీపీ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ అంగన్‌వాడి టీచర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూపరిహారం కోసం రైతుల అభిప్రాయాలు సేకరణ

తాండూరు రూరల్: బైపాస్ రోడ్డు కోసం రైతుల వద్ద నుంచి సేకరించిన భూముల నష్ట పరిహారం అంచనా వేసేందుకు రెవెన్యూ అధికారులు గురువారం చెంగోల్ గ్రామాన్ని సందర్శించారు. తహసీల్దార్ రాములు, సబ్ కలెక్టర్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ శివకుమార్ గ్రామానికి చేరుకుని రైతుల వివరాలు సేకరించారు. కొంతమంది రైతులను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పరిహారం గురించి వివరాలు సేకరించారు. కొంత మంది రైతులు ఎకరాకు రూ.10లక్షల పరిహారం అందించాలని, మరికొందరు రైతులు రూ.20లక్షల వరకు పరిహారం అందించాలని కోరారు. అధికారులు సమగ్ర వివరాలను క్రోడీకరించి సబ్ కలెక్టర్ కార్యాలయానికి అందజేయడం జరుగుతుందన్నారు. వీరివెంట వీఆర్వో అంజిలయ్య, రైతులున్నారు.

'పనిచేసే నాయకుడికే పట్టం కట్టాలి'

యాలాల: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసే నాయకులకే పట్టం కట్టాలని డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దేవనూరు, గోరేపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు ఇప్పటి నుంచే ప్రజలను జాగృతం చేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వచ్చి మాయమాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలు పట్టించుకోరాదని చెప్పారు. అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వీరేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారా మహిపాల్‌రెడ్డి, ముజీబ్, మైనొద్దీన్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'మహాదీక్షను విజయవంతం చేయాలి'

తాండూరు: సామాజిక వర్గాలు ఒక్కటై పోరాటం సాగించి మహనీయులు కలలుగన్న పేద, బడుగు వర్గాల అభివృద్ధికై ఈనెల 10న పరిగిలో తలపెట్టిన మహాదీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.రామన్న ఒక ప్రకటనలో కోరారు. గురువారం తాండూరులో పరిగి మహాదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పరిగిలో తలపెట్టే దీక్షలకు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కె.దేవదాస్, జగన్నాథ్‌రెడ్డి, వెంకట్, దేవరాజ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రాల పంపిణీ

తాండూరురూరల్: మండలంలోని మల్కాపూర్ ఇండియా సిమెంటు కర్మాగారం ఆధ్వర్యంలో వినికిడి యంత్రాలను కర్మాగారం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సూభాష్‌చంద్రభోస్ ఆధ్వర్యంలో గురువారం కర్మాగారంలో కార్మికులకు పంపిణీ చేశారు. గత నెల 29న కొత్లాపూర్ గ్రామంలో వైద్యం శిబిరం నిర్వహించగా, 48 మందికి కళ్ల అద్దాలు అవసరమని గుర్తించారు. మరో 8 మంది శస్త్రచికిత్సలు జరిపించారు. మరో 15 మందికి వినికిడి యంత్రాల సమస్య ఉందని, అందుకు అనుగుణంగా వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీజీఎం మోజస్, వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ దేవకుమారి, కె.వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మీ.. నమోస్తుతే..



- బంగారు నాణేలను పూజించడం ఆనవాయితీ
- నూతన వధూవరులకు కానుకల సమర్పణ
- భారీగా పెరిగిన పూలు, పండ్ల ధరలు

వికారాబాద్ ఫీచర్స్ : హిందూ సాంప్రదాయం ప్రకారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వరలక్ష్మీ వ్రతం అత్యంత విశిష్టమైనది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందువచ్చే శుక్రవారం రోజున(2వ శుక్రవారం) వరలక్ష్మీ వ్రతాలను ఆచరించడం తరతరాలుగా ఓ ఆచారంగా కొనసాగుతోంది. సకల సంపదలకు మూలమైన లక్ష్మీదేవికి మరో రూపంగా





నేడు వరలక్ష్మీ వ్రతం

భావించే వరలక్ష్మీ అమ్మవారిని కోరిన వరాలిచ్చే దేవతగా భక్తులు అభివర్ణిస్తారు. ఈ రోజున మహిళలు తెల్లవారుజామునే తలస్నానాలుచేసి మడి, ఆచారాలను విధిగా పాటించి కొత్త దుస్తులను ధరిస్తారు. ఇళ్లను రంగవల్లులతో అందంగా అలంకరిస్తారు. చేతులకు పసుపు పచ్చని రంగులో ఉండే కంకణధారణ చేస్తారు. ఇళ్లల్లో అమ్మవారి వెండి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హిస్తారు. తీయని వంటకాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. నేడు వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటున్న నేపథ్యంలో ఆంధ్ర జ్యోతి ప్రత్యేక కథనం...

నూతన వధూవరులకు కానుకల సమర్పణ

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే మహిళలు ఆ రోజున కొత్తగా పెళ్లైన నూతన వధూవరులను ఇళ్లకు పిలిచి వారికి కానుకలు, స్వీట్లు సమర్పిస్తారు. దీనిని ఓ ప్రత్యేకతగా చెప్పవచ్చు. సాయంత్రం పొరుగింటి మహిళలను పిలిచి తాంబూలం ఇస్తారు. అనంతరం మహిళలంతా కలిసి అమ్మవారిని స్తుతిస్తూ మంగళహారతి పాటలు పాడతారు.

బంగారు నాణేలకు పూజలు

వరలక్ష్మీ వ్రతం నిర్వహణకు ఏర్పాటు చేసిన పూజా మండపంలో పండుగ రోజు స్థోమత కలిగినవారు బంగారు నాణేలను, కొత్త చీరలను ఉంచి పూజలు నిర్వహిస్తారు. అమ్మవారిని సువర్ణ రూపంలో పూజిస్తే ఇంట్లో సుఖ, సంతోషాలు విలసిల్లుతాయని, సిరి సంపదలు తులతూగుతాయని భక్తుల విశ్వాసం. అయితే చుక్కలను అంటుతున్న బంగారం ధరలు మధ్యతరగతి, సామాన్యుల కుటుంబాల ప్రజలకు భారంగా మారాయి. మార్కెట్‌లో ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.2,700 నుంచి రూ.3000 వరకు పలుకుతోంది. అణా ఎత్తు రూపు రూ.2,200 నుంచి రూ.2,400 వరకు పలుకుతోంది. ధరలు ఇంత భారీ స్థాయిలో ఉండడంతో వరలక్ష్మీ వ్రతం రోజు బంగారు నాణేలను పూజించడం కష్టసాధ్యంగా మారింది. అయితే కొందరు మాత్రం అణా రూపులను పక్కనపెట్టి అర్ధణా, కాణీ ఎత్తులపై ఆధారపడుతున్నారు. వీటి ధరలు వరుసగా రూ.1300, రూ.650 వరకు ఉన్నాయి.

దుకాణాల్లో సందడి

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు అవసరమైన సామాగ్రి కొనుగోళ్లలో బిజీగా మారారు. దీంతో పట్టణాలు, నగరాలు తేడా లేకుండా అన్నిచోట్లా కూడా గురువారం సంబంధిత దుకాణాలన్నీ కిటకిటలాడాయి. బంగారు, నగలు, వస్త్ర దుకాణాలతోపాటు కిరాణా షాపులు, పూలు, పండ్ల దుకాణాలకు గిరాకీ బాగా పెరిగింది. పండుగ దగ్గర పడడంతో అందరూ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

సుడిగుండంలో సూడాన్ విద్యార్థులు

- అక్కడ సంక్షోభం.. ఇక్కడ క్షోభ
- ఖండాలు దాటివచ్చిన దక్షిణ సూడాన్ విద్యార్థుల యాతన
- ఆర్థిక ఇబ్బందులతో సతమతం
- రాష్ట్ర ప్రభుత్వ సాయంతో ముందుకు




ఇబ్రహీంపట్నం : ఉన్నత చదువుల కోసం దేశం విడిచి భారత్‌కు వచ్చి చదువుతున్న దక్షిణ సూడాన్‌కు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ దేశంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభం వారి పాలిట శాపంగా మారింది. ఖండాలు దాటి వచ్చిన విద్యార్థులు ఇపుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతున్నారు. ఇబ్రహీంపట్నం గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న విదేశీ విద్యార్థుల దీనగాథ తెలిసి రాష్ట్ర ప్రభుత్వం కనికరించింది. కష్టాల్లో ఉన్న ఈ విద్యార్థులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొంత సహాయం చేసింది. ఆరు నెలలపాటు ఒక్కో విద్యార్థికి 5వేల రూపాయల చొప్పున 63మంది విద్యార్థులకు అందచేసింది. వారి భవిష్యత్తును కాపాడేందుకు ఆర్థిక సహాయాన్ని అందించింది. అయితే తరువాత పరిస్థితి ఏమిటో తెలియక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ఇక్కడ చదువు కొనసాగించలేక చదువు వదిలి వెళ్లలేక క్షోభను అనుభవిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నంలోని గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో 63మంది దక్షిణ సూడాన్ విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 39మంది ఇంజనీరింగ్ చదువుతుండగా 24మంది బీ ఫార్మసీ చదువుతున్నారు. వీరి చదువులకయ్యే ఫీజులతోపాటు ఉపకార వేతనాలు చెల్లించేందుకు అక్కడ సూడాన్ ప్రభుత్వం అంగీకరించడంతో వీరంతా ఇక్కడ చదువుకునేందుకు కేంద్రం నుంచి అనుమతి లభించింది. అయితే తొలి ఏడాది వీరికి అక్కడ ప్రభుత్వం నుంచి సక్రమంగానే ఫీజులు అందాయి. ఇటీవల దక్షిణ సూడాన్ దేశంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల కారణంగా ప్రభుత్వం కుప్పకూలింది. అంతర్ యుద్ధాలు తలెత్తడంతో ఆ దేశం తీవ్ర సంక్షోభంలో ఉంది. దీంతో ఈ విద్యార్థులకు సహాయం ఆగిపోయింది. ఆరు నెలలుగా దక్షిణ సూడాన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకరంగా మారింది. అందరికీ ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు. ఇంత ఇబ్బందులు పడుతున్నా ఈ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతున్నారు. వీరు చదువులతోపాటు క్రీడలు, ఇతర అంశాల్లో కూడా మంచి నైపుణ్యం చూపుతున్నారు. విద్యార్థుల హాజరుశాతం, మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉండడంతో 'కోవా' అనే స్వచ్ఛంద సంస్థ వీరి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది. వారి భవిష్యత్తుకు ఆటంకం కలగకుండా చూడాలని కోరింది. దీంతో ప్రభుత్వం వీరందరికీ నెలసరి ఖర్చుల కోసం నెలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు అంగీకరించింది. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆరునెలలపాటు ఒక్కో విద్యార్థికి రూ. 30వేల చొప్పున మొత్తం రూ.18.90లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మొత్తాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి గత నెల 19వ తేదీన రంగారెడ్డి కలెక్టరేట్‌లో చెక్‌రూపంలో విద్యార్థులకు అందచేశారు. మరో ఆరు నెలల తర్వాత వీరి చదువుల సామర్థ్యాన్నిబట్టి వీరికి మరో విడతగా ఆర్థికసాయం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. సూడాన్‌లో యూనివర్సిటీలు, కళాశాలలున్నా నాణ్యమైన విద్యకోసం ఇక్కడకు వచ్చి అనుకోని ఇబ్బందుల వల్ల కష్టాలు పడుతున్న తమను ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి తాము జీవితాంతం రుణపడి ఉంటామని విద్యార్థులు చెబుతున్నారు. ఇపుడు భారతదేశంపై తమకు మరింత గౌరవం పెరిగిందని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ విద్యాసంస్థల్లో సూడాన్‌తోపాటు ఉగాండా, సోమాలియా, ఆఫ్ఘనిస్తాన్, యెమెన్, బూటాన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 200మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. మిగిలిన వారంతా తమ సొంత ఖర్చులతో ఇక్కడ విద్యను అభ్యసిస్తుండగా సూడాన్ విద్యార్థులు మాత్రమే అక్కడి ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువులు కొనసాగిస్తున్నారు. ఇక్కడ కళాశాల యాజమాన్యం కూడా విద్యార్థుల పరిస్థితి అర్థం చేసుకుని చదువులకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది.

ఆటల్లో రాణిస్తున్నారు..

వీరు చదువుల్లో మంచి ఫలితాలు చూపడమేగాక ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్‌లో బాగా రాణిస్తున్నారు. ఇటీవల ఇంటర్ ఆఫ్రికన్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని వీరు రన్నరప్‌గా నిలిచారు. ఈ ప్రాంతంలో జరిగే ఇంటర్ కాలేజ్ టోర్నమెంటుల్లో వీరు తప్పనిసరిగా ఆడుతున్నారు. వీరు కళాశాలలో జిమ్‌ను బాగా వాడుకుంటారు. పాటల పోటీల్లోనైతే మహా ఇష్టంగా పాల్గొంటారు. మనం తీసుకునే ఆహారమే తీసుకుంటున్నా కారం తక్కువగా తింటారు. వీరికోసం భోజనం సపరేటుగా వండుతున్నారు.

ప్రభుత్వ సాయం మరువలేం..

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సహకారం ఎప్పటికీ మర్చిపోలేం. పరిస్థితులు బాగాలేని కారణంగా ఇక్కడకు వచ్చి చదువులు కొనసాగిస్తున్నాం. కళాశాలలో కూడా ఏ లోటు రాకుండా చూసుకుంటున్నారు. ఓ రకంగా చెప్పాలంటే అన్నీ మరిచిపోయి మా పనులు మేము చేసుకుంటున్నాం.



- సైమన్ రుఫీనో, సివిల్ ఇంజనీరింగ్ మూడో సంవత్సరం

చెడు అలవాట్లకు దూరం..

మద్యం, సిగరెట్ లాంటి వాటికి దూరంగా ఉంటున్నాం. ఈ మధ్యకాలంలో డ్రగ్స్, గంజాయి అని వింటున్నాం. వీటితో కొందరు జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఇక్కడ మాకు మేమే ఆంక్షలు విధించుకుని ఉంటున్నాం. వచ్చింది చదువుల కోసం. వీటిని పూర్తి చేసుకుని స్వదేశానికి వెళ్తామేగాని మాకు ఇంకేం వద్దు.



- మైఖేల్‌జెరా, బీ ఫార్మసీ మూడో సంవత్సరం

ఇక్కడ మంచి వాతావరణంలో చదువులు


ఇక్కడ మంచి వాతావరణంలో చదువులు కొనసాగిస్తున్నాం. ఇండియాతోపాటు ఇతర దేశస్థులైన విద్యార్థులతో మమేకమై ఉంటున్నాం. మాకు వేరే ఆలోచన లేకుండా ఇక్కడకు ఎందుకొచ్చామనేదే ముఖ్యం. ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నాం.



- బోరిన్‌జునౌన్, బీటెక్ మూడో సంవత్సరం

చదువుల్లో ప్రతిభ చూపుతున్నారు

సౌత్ సూడాన్ విద్యార్థులు చదువుల్లో మంచి నైపుణ్యం చూపుతున్నారు. అక్కడ దేశ ఆర్థిక పరిస్థితి దిగజారడంతో స్కాలర్‌షిప్‌లు విడుదల చేయలేకపోతుంది. ఇదే విషయం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి వి.కె.సింగ్ దృష్టికి తీసుకెళ్లాం. అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొంత ఆర్థికసాయం చేసింది.



- ఎల్.నటరాజన్, గురునానక్ విద్యాసంస్థల డైరక్టర్

ఆనవాయితే ఆయువుగా

- భక్తి ప్రపత్తులతో పండగలు జరుపుకుంటున్న గిరిజనులు
- ధనిక పేద తారతమ్యం లేకుండా జరపడం వీరి సంప్రదాయం

యాచారం: ప్రతి ఏటా శ్రావణ మాసంలో గిరిజనులు ఎంతో వైభవంగ తుల్జాభవాని, సద్గురుసేవాలాల్‌ల సంబరాలను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. యాచారం మండలంలోని నక్కగుట్టతండా, బొల్లిగుట్టతండా, నీలిపోచమ్మతండా, ఎనెకిందితండా, మర్లకుంటతండా, మంగలిగడ్డ తండా, మంథన్‌గౌడ్, శ్రీమంతగూడ, నూన్‌సావ్‌తండా, తక్కళ్లపల్లితండా, కొత్తపల్లితండా, ఎర్రగొల్లతండా, వేపపురి తండా, నల్లవెల్లితండాలున్నాయి.

సీత్లపండగ..

సీత్ల పండగ పురస్కరించుకొని గిరిజనులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. అమ్మవారికి ప్రత్యేక పూజ చేస్తారు. జొన్నలతో వండిన నైవేద్యం అమ్మ వారికి సమర్పిస్తారు. కుల దేవత ముందు రకరకాల వంటకాలను పెట్టి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలను వంటలపై నుంచి దాటిస్తారు. పెళ్లికాని యువతులు అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం తండాలో కుల పెద్దల ఆధ్వర్యంలో తమ ఆచారసంప్రదాయాలకు సంబంధించిన పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ జల్సా చేస్తారు. కేవలం భక్తి పాటలతో తండా వాసులను మురిపిస్తారు. తండావాసులంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కొలుస్తూ పాటలు పాడుతూ ఆటలాడడం పండగ ప్రత్యేకత.

మెరమ్మ..

మెరమ్మ పండగ సందర్భంగా కులదేవతకు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుంచి సాయంత్రం దాక పూజలు చేస్తారు. బెల్లంతో వండిన అన్నాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. సేవాభయ్యాకు నైవేద్యం సమర్పించి అమ్మవారిని కొలుస్తారు.

తీజ్..

తీజ్ పండగ సందర్భంగా గిరిజనులు చెట్టుకింద తుల్జాభవాని మాత విగ్రహం ప్రతిష్ఠించి అమ్మవారికి మొలకలు నైవేద్యం సమర్పిస్తారు. 9రోజుల పాటు ఈపండగ చేసుకుంటారు. మొలకలను తమ సమీప బంధువులకు, కుటుంబీకుల జేబుల్లో వేసి సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడ్ని వేడుకుంటారు. తమ జేబుల్లో ఉన్న మొలకలను ఎంతో పవిత్రమైన ప్రదేశాల్లో పెట్టి అమ్మవారిని కొలుస్తారు. ఈ సందర్భంగా వివాహం కాని యువతులు తమకు వివాహం కావాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేస్తారు.

ఇక మేరమ్మ, జగదాంబ, ముత్యాలమ్మ, తుల్జాభవాని, సద్గురుసేవాలాల్‌కు తమ ఆచార సాంప్రదాయం ప్రకారంగా రకరకాల జెండాలు చేతపట్టి ఎంతో పవిత్రంగా నెయ్యి, వెన్న, బెల్లంతో తయారు చేసిన బోనాన్ని అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తారు. అమ్మవారికి బోనం సమర్పించే ముందు తండా వాసులంతా తెచ్చిన రకరకాల జెండాలను కులదేవత ముందు బిగించి తమ కష్టాలు తీర్చమని కులదేవతను వేడుకోవడం ఆనవాయితీ. పండగకు ముందు ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారంతా వారు వచ్చే వాహనాలకు జెండాలు కట్టి తమకు ఎలాంటి అరిష్టాలు రాకుండా చూడమని వేడుకోవడం వీరి ఆనవాయితీ. అనంతరం రకరకాల వంటలతో తెచ్చిన బోనాన్ని నైవేద్యంగ అమ్మవార్లకు సమర్పించే ముందు బోనాలను సామూహికంగా అమ్మవారి ముందు పెడతారు. అనంతరం మహిళలంతా మూకుమ్మడిగా మోకాళ్లపై నిలబడి తమ కష్టాలు తీర్చమని, తండా వాసులకు సుఖసంతోషాలు కల్గించాలని అమ్మవార్లను కొలుస్తారు. కాగా బోనాలను తమ శిరస్సున ధరించే ముందు మహిళలు కుల ఆచారం ప్రకారంగా గిరిజనులు గవ్వలతో తయారు చేసిన ప్రత్యేక దుస్తులను తలపై పెట్టుకొని దానిపై బోనం పెట్టుకొని బోనాలను అమ్మవారికి సమర్పించడం కోసం ఊరేగింపుగా అమ్మవారి దేవాలయం వద్దకెళ్లి సమర్పించడం వీరి ఆచారం. గిరిజనుల మత గురువు సేవాలాల్‌మహరాజ్ విగ్రహాన్ని రంగారెడ్డి జిల్లాలో మొదటిసారిగా నక్కగుట్టతండాలో ఈ ఏడాది కొత్తగా ఆయనకు గుడి కట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆయన జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ ఏడాది నక్కగుట్టతండాలో ప్రతిష్టించి వారం రోజుల పాటు యజ్ఞహోమాదులు చేయడంతో పాటు అభిషేకాదులు చేశారు. కాగా తొలకరి వానలు కురియగానే ఆవులు, గేదెలకు ప్రత్యేక అలంకరిస్తారు. ముందు గోమాతకు పూజలు చేసి పుష్కలంగా పంటలు పండాలని, తమ అరిష్టాలు తీర్చమని కులదేవతలకు మొక్కుతారు. వీరు తమ పశువులకు కూడా హర్య, అర్జున, పాండ్య, భీమా, మెర్యా, పుల్యా, లచ్చి, గౌళీ అని రకరకాల పశువులకు పెడతారు. అవే పేర్లతో వాటిని పిలుస్తారు. ఇది గిరిజనుల ఆచారంగ చెబుతారు.


సీత్ల పండగ ఉత్సవంలో పాల్గొన్న మహిళలు


సీత్ల ఉత్సవంలో..


కులదేవత తుల్జాభవాని మాత


ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

ఆచార సంప్రదాయలు పాటిస్తాం



ఆచార సంప్రదాయాలను పాటిస్తాం, ఆచారం ప్రకారంగా బోనాలు సమర్పిస్తాం. ఇందులో ధనిక పేద అనే తేడాలేకుండా అంతా సోదర భావంతో ఉండి అమ్మవార్లను కొలుస్తాం. ఇక్కడ ఒకటి చెప్పాలి. కేవలం మా కష్టాలు తీర్చమని అమ్మవారికి కొలవడంకాకుండా తండా వాసులంతా సుఖంగా ఉండేలా కాపాడు కులదేవతను వేడుకోవడం మాఆచారం.

- రమావత్‌జ్యోతినాయక్, యాచారం ఎంపీపీ

ఆపదలో ఉన్నా వారికి సాయం



మా ఆచారం ప్రకారంగా కులదేవతకు ఎంతో భక్తి ప్రపత్తులతో పూజలు చేస్తాం. మా పండగల సమయంలో పేదోడు ఆపదలో ఉన్నా వారికి ఆర్థికంగా సాయమందించి ఆదుకుంటాం. బోనాల పండగ సందర్భంగా తండా వాసులను సుఖసంతోషాలతో ఉంచాలని వేడుకోవడం ఆనవాయితీ. ఇక దసరా పండగ సందర్భంగా పేదలకు మావంతుగా సాయమందిస్తాం.

- వర్త్యావత్‌రాజునాయక్, నందివనపర్తి సర్పంచ్

అంతా మా ఇష్టం

- మూసీ ప్రధాన కాలువకు ఇష్టానుసారంగా పైపులు ● వృథాగా పోతున్న నీరు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండలంలోని ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులోకి వచ్చే నారాయణరావు చానెల్ ప్రధాన కాలువకు ఇష్టానుసారంగా తవ్వకాలు చేపట్టి నీటిని వృథా చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడిపల్లి మండలంలోని పీర్జాదీగూడ వద్ద మూసీనదిపై నిర్మించిన అనకట్ట (నారాయణరావు కత్వ) నుంచి ఘట్‌కేసర్ మండలానికి సాగునీరు అందుతుంది. దాదాపు 15 కిలోమీటర్ల వరకు ప్రవహించే ఈ కాలువ ద్వారా ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులోకి మూసీ నీరు చేరుతుంది. ఈ 15 మీటర్లలలో కచవానిసింగారం, ముత్వేలిగూడ, ప్రతాప్‌సింగారం, మక్తా, సాధత్‌అలీగూడ, వెంకటాపూర్, తెనూగూడెం, ఏదులాబాద్ గ్రామాలలోని పొలాలకు సాగునీరు అందిస్తుంది. ప్రధానంగా నీరు కత్వల ద్వారా పొలాలకు సాగునీరు చేరుతుంది. ప్రధాన కాలువకు ఇటీవల పైపులు వేసి నీటిని కిందికి మళ్లిస్తున్నారు. దీంతో ఎక్కువ నీరు వృథాగా పోయి చివర ఉన్న పొలాలకు నీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని గ్రామాలలో 50 శాతం వరిసాగు చేస్తుండగా మరో 50 శాతం పశుగ్రాసమైన గిన్ని గడ్డిని సాగుచేస్తున్నారు. తెనుగూడెం సమీపంలోని కుమ్మరికుంట నుంచి ఏదులాబాద్ చెరువులోకి అలాగేచుట్టు కాలువకు నీరందించే ప్రధాన కాలువకు ఘణాపూర్ రెవెన్యూలో పాతపైపులైను నుంచి నీరు సరిపోను లేదని ఓ గిన్ని గడ్డి కాంట్రాక్టర్ కింది నుంచి కొత్తగా పైపులైను వేయడంతో నీరు పెద్ద ఎత్తున వృథాగా పోతుందని రైతులు వాపోతున్నారు. వృథాగా పోతున్న మూసీనీరు కొర్రెముల రెవెన్యూలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌ను ముచెంత్తడంతో ఫంక్షన్ హాల్ నిర్వహకుడు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 60 ఏకరాలలో గడ్డి పొలాలు పారి నీరంత వృథాగా పోయి తిరిగి మూసీలో కలుస్తున్నాయి. కొర్రెముల రెవెన్యూలో ఉన్న ఫంక్షన్‌హాల్‌లోకి మూసీ మురికి చేరి పరిసరాలు కలుషితం అవుతున్నాయని ఫంక్షన్ హాల్ యజమాని రమేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రైతులు అవసరమైన మేరకు నీటిని వాడుకోని ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని అయన నీటి పారుదల శాక అధికారులను కోరారు. ఈ విషయమై నీటిపారుదలశాఖ ఏఈ నివేదితను వివరణ అడగగా గతంలో ఉన్న పైపుల నుంచి కిందికి తగినంత నీరు రాకపోవడంతోనే కొద్ది దూరంలోనే మరోలైను వేశారని తెలిపారు. ఫంక్షన్‌హాల్‌లోకి చేరిన మూసీనీటిని పరిశీలించానని సదరు గడ్డి కాంట్రాక్టరును విచారించి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.


ఫంక్షన్ హాల్‌లోకి చేరిన నీరు


మూసీ ప్రధాన కాలువ

ఇష్టానుసారంగా పైపుల ద్వారా నీటి మళ్లింపు



ఏదులాబాద్ చెరువుకు నీరందించే మూసీ ప్రధాన కాల్వను ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి పైపులు వేస్తున్నారు. దీంతో నీరు అవసరానికి మించి కిందికి వెళ్లి నీరంత వృథాగా పోతున్నాయి. కాల్వకు ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలి.

- నానావత్ సురేష్ నాయక్, గ్రామస్థుడు ఫకీర్‌టెక్యా

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term investment credit lending in agriculture, contributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్పారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. రుణ ధ్రువ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు
33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్
35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు
38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం
45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 106
విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15, 12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR INORBIT MALL 10.10,1.35,4.10,7.35,10.45
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR CENTRAL MALL 10.10,12.45,4.20,7.15,10.50
PVR FROUM MALL 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX GVK 10.10,1.20,4.20,7.20,10.30
INOX M.P. Mall Kachiguda 10.00,3.50,6.50,10.00
BIG Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis KUKATPALLY 10.00,4.20,7.20,10.40
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,4.20,7.40,10.40
Cinépolis ATTAPUR 10.10,4.10,7.30,10.45
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN CINE SQUARE UPPAL - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
ASIAN CINEMAS - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN CINEMAS - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల

అన్నపూర్ణ - ముల్కనూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
లక్ష్మి - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్
అన్నపూర్ణ - చేల్పూర్

సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్
మోహన్ - కెసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

RK Media - 7799777904

విజయవంతమైన 2వ వారం



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
PVR మాదాపూర్ - 10. 20PM
PVR బంజారాహిల్స్ - 1.00PM
PVR పంజాగుట్ట ఎ/సి - 4.10PM
PVR కూకట్‌పల్లి - 4.20,10.45PM
INOX బంజారాహిల్స్ - 1.00,6.55
ఎ/సి - అమీర్‌పేట్ - 4.25PM
శామీర్‌పేట్ - 10.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.25PM
Cinépolis మల్కాజ్‌గిరి 10.30PM
Cinépolis ఎ/సి - అత్తాపూర్ 7.25PM
Cine Planet - కొంపల్లి 1.40,10.40
దిల్‌సుఖ్‌నగర్ - 11.00,7.50
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN - ఉప్పల్ 1.45,4.40,10.35
CINEPRIDE 11.15,2.30,6.15,9.15
ASIAN ఎ/సి - కూకట్‌పల్లి 1.50,7.20
ASIAN - అత్తాపూర్ 1.40,10.15
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.45PM
MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.45,10.45
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC **ప్రతిమ** 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
SVC **కృష్ణ** కళామందిర్ 70 ఎంఎం ఎ/సి - జనగాం
SVC **శ్రీతిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రాంనగర్

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS **రామకృష్ణ**
70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15
తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 9.00,11.45, 12.00,2.30,2.45, 5.15,5.30,8.00,8.15,11.00
బిగ్ స్క్రీన్: 12.30,4.00,10.15
PVR 10.05,11.05,11.40,12.45,1.45, 2.20,3.50,4.50,6.55,7.55,10.00,11.00
PVR 10.15,12.55,4.00,4.30,7.35,11.10
PVR 10.10,11.05,1.15,1.45, 4.20,4.50,7.25,7.55,10.30,11.00
PVR 10.00,10.35,11.05,1.15,1.45,2.25, 3.35,4.50,5.30,6.40,7.15,7.55,9.45,10.20,11.00
INOX 10.05,10.15,10.40,12.40, 1.15,3.40,4.20,6.40,7.25,9.40,10.00,10.30
INOX 9.45,10.35,12.45,1.30, 3.45,4.30,6.45,7.30,9.45,10.30
AMEERPET 10.00,10.30,1.00,1.50,4.10,7.20,7.50,10.40
SHAMEERPET 10.00,10.45,1.00,4.10,7.20,7.45,10.40
Cinépolis 9.40,10.20,11.30,12.10, 1.30,3.20,4.107.50,9.25,10.15,11.00
Cinépolis 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis ATTAPUR 9.20,10.20,11.00,12.30,1.30, 2.10,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50, 4.10,4.45,7.00,7.45,10.00,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
11.00,1.10,2.00,4.10,5.00,8.00,10.40,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
ASIAN ఉప్పల్ - 10.35,1.35, 1.55,4.45,7.30,7.40,10.40
CINEPRIDE 11.30,2.45,6.20,9.45
ASIAN MULTIPLEX KUKATPALLY 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.40,1.40,7.40,10.40
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.15
Cinetown 11.15,2.30,6.15,9.15
MULTIPLEX BVK 11.00,1.50,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30,9.30
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్


స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
మెట్రో - బహుదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
దేవి కాంప్లెక్స్ - వరంగల్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం
తిరుమల - నిజామాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
పరమేశ్వరి- కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
దుర్గా కళామందిర్ - జగిత్యాల
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ
మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
అమర్ 70 ఎ/సి - బాల్కి
మంజునాథ్ - సింధనూర్
జయశ్రీ ఎ/సి - షాపూర్
వెంకటేశ్వర - బసవకళ్యాణి
అమర్ ఎ/సి - గంగావతి
ఎస్ఎన్‌టి - రాయచూర్

INDRA FILMS RELEASE

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45
PVR INORBIT MALL ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ -1.00,4.05,7.35
PVR CENTRAL MALL సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR FROUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45
Cinépolis CCPL - MALKAJGIRI సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis ATTAPUR సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI SECUNDERABAD 1.50,7.45,10.30
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

MIRAJ CINEMAS మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T² ఎ/సి - 2.00,6.00,9.00
INOX GVK One Mall జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX M.P. Mall 1.20,4.20,7.20,10.20

ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN CINEMAS 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీ శ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

దిగొచ్చిన కోడి

● తగ్గుముఖం పట్టిన చికెన్ ధర
● మాంసం వ్యాపారులపై శ్రావణ మాసం దెబ్బ
● వెలవెలబోతున్న దుకాణాలు

శ్రావణం ఎఫెక్ట్..

వికారాబాద్ అర్బన్ : శ్రావణమాసం ఎఫెక్ట్ మాంసం వ్యాపారంపైన పడింది. శ్రావణమాసం కావడంతో చికెన్ ధరలు తగ్గుముఖం పట్టాయి. ధర తగ్గినా వ్యాపారం అంతంతమాత్రంగానే ఉందని చికెన్ సెంటర్ నిర్వాహకులు వాపోతున్నారు. శ్రావణమాసంలో పూజలు, వ్రతాలు, వివాహాల వంటి శుభకార్యాలు ఎక్కువగా జరుగుతాయి. శ్రావణమాసంలో చాలామంది మాంసాహారం, మద్యానికి దూరంగా ఉంటారు. చికెన్ కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ ప్రభావం నెల రోజుల పాటు కొనసాగుతుంది. ఈ ఏడాది వేసవిలో ఎండ దెబ్బకు భారీగా కోళ్లు చనిపోవడంతో పెంపకందారులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రభావం కోళ్ల పెంపకంపై పడింది. డిమాండ్ మేరకు కోళ్ల సరఫరా లేక చికెన్ ధర అమాంతం పెరిగిపోయింది. పెరిగిన చికెన్ ధరలు చూసి మాంసం ప్రియులు బెంబేలెత్తిపోయారు. గత



వారం వరకు చికెన్ కిలో ధర రూ. 200 వరకు పలికింది. శాౖవణమాసం ప్రభావంతో ఆ ధర కాస్తా రూ.120కు పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చికెన్ ధర సామాన్యుడికి అందుబాటులో ఉన్నా, శ్రావణ మాసం ప్రభావంతో చికెన్ ప్రియులు తినలేని పరిస్థితి. మరోవైపు ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురవడం కూడా ధరపై ప్రభావం చూపుతోందని వ్యాపారులు అంటున్నారు.

వ్యాపారులు ఢమాల్..

వికారాబాద్ జిల్లా పరిధిలో వందల సంఖ్యలో చికెన్ దుకాణాలు ఉంటాయి. కోడి కిలో రూ.68, డ్రెస్సింగ్ చేసిన మాంసం రూ.120, స్కిన్‌లెస్ రూ.140కి విక్రయిస్తున్నారు. కిలో ధర రూ.200 ఉన్నప్పుడే అంతోఇంతో వ్యాపారం జరిగేదని, ప్రస్తుతం పెద్ద దుకాణాల్లో రోజుకి రూ.2 వేల నుంచి రూ.5 వేలు మించి వ్యాపారం కావడం లేదని చికెన్ దుకాణాల నిర్వాహకులు వాపోతున్నారు.

నిలకడగా మటన్ ధర..

చికెన్ ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నా... మటన్‌పై మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదు. శ్రావణ మాసంలో సైతం మటన్ ఎప్పటిలాగానే కిలో రూ. 420 నుంచి 440 వరకు అమ్ముతున్నారు.



రూ. 120కి పడిపోయింది

శ్రావణ మాసం కారణంగా వ్యాపారం దెబ్బతింది. ధర ఏకంగా రూ. 200 నుంచి రూ. 120కి పడిపోయింది. మరో నెల రోజులు పాటు పరిస్థితి అలాగే ఉంటుదని భావిస్తున్నాం. అయితే ధర తగ్గినా వ్యాపారం మాత్రం పుంజుకోవడం లేదు. -శ్రావణ్, చికెన్ దుకాణం వ్యాపారి



శ్రావణం గడిచే వరకు ఇలాగే..

శ్రావణ మాసం పూర్తయే వరకు పరిస్థితి ఈ విధంగానే ఉంది. మాంసం కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దాదాపు అమ్మకాలు నిలిచిపోయాయి. చెప్పాలి. చికెన్ ధర పడిపోయినా ఎవరూ కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదు. - గౌస్‌మియా, చికెన్ వ్యాపారి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి

మూసీ ప్రక్షాళనపై

రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

● పైపై మెరుగులు అద్ది రియల్ వ్యాపారం చేయాలనుకుంటోంది...
● బీజేపీ మూసీనది ప్రక్షాళన కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి

అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళన విషయంలో పైపై మెరుగులు దిద్ది దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకునేందుకు ప్రయత్నిస్తుందని భారతీయ జనతాపార్టీ మూసీ నది ప్రక్షాళన కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి మూసినది అనగానే ఒక 20 కిలోమీటర్లు మాత్రమే గుర్తుకు వస్తుందన్నారు. మూసీ నది జన్మస్థానం అయిన అనంతగిరి కొండలు గుర్తుకు రావడం లేదన్నారు. అనంతగిరివైపు చూడడం లేదని ఆరోపించారు. మూసీ నదికి అనంతగిరి నుంచి సూర్యాపేట వరకు ప్రక్షాళన చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ విషయంలో మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. రెండు వారాల్లో వికారాబాద్‌లో సెమినార్ నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో ప్రజలను చైతన్యపరుస్తామని చెప్పారు. మూసీ నది పాడవటం మూలంగా భవిషత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది అనే విషయాలను ప్రజలకు చెప్పాలిన అవసరం ఉందన్నారు. అనంతగిరి, మూసీ నదులను కాపాడుతూ ప్రజల్లో ఖచ్చితంగా చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోది ప్యారీస్ సమ్మిట్‌లో ప్రసంగించినపుడు ప్రపంచ దేశాలన్ని ప్రసంగించాయన్నారు. ఎండలు ఎక్కువగా ఉండడానికి కారణం వాతావరణంలో మార్పులేనని, ఈ మార్పులు రావడానికి కారణం చెరువులు, నదులు, అంతరించి పోవడమేనని చెప్పారు. నాగరికతలు ప్రారంభమయ్యింది నదీ పరీవాహక ప్రాంతాల్లోనేనన్నారు. అలాంటి నదులన్ని ప్రజల మూలంగానే నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత సంస్కృతి పర్యావరణంతో ముడిపడి ఉందన్నారు. కాని ప్రస్తుత పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. నేటి యువత పచ్చదనాన్ని ఆస్వాదించేందుకు అనంతగిరి లాంటి ప్రాంతాలకు వస్తున్నారు కాని వాటిని ఎలా కాపాడుకోవాలో ఆలోచించచడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ నిపుణులు నర్సింహారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండుగౌడ్, ఉపాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు సుచరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు.. విలువలతో కూడిన

విద్యనభ్యసించాలి

● అవినీతి నిరోధక శాఖ మాజీ డైరక్టర్ జనరల్ ఎకె ఖాన్

ఘట్‌కేసర్: విద్యార్థులు విలువలతో కూడుకున్న విద్యనభ్యసించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అవినీతి నిరోధకశాఖ మాజీ డైరక్టర్ జనరల్ ఎకె ఖాన్ కోరారు. గురువారం మండలంలోని అవుశాపూర్ సమీపంలో గల విజ్ఞానభారతి ఇంజనీరింగ్ కళాశాలలో నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని సన్మార్గంలో నడవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు విద్యతో పాటు సమాజానికి అవసరమయ్యే పరిశోధనలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివినప్పుడే ఎంచుకున్న లక్ష్యం సులువు అవుతుందన్నారు. లక్ష్యం నెరవేరడానికి కొన్ని సమయాలలో చాలాసార్లు ప్రయత్నించాల్సి ఉందన్నారు. ఓడిపోయామని నిరాశ చెందకుండా నిరంతరం సాధన చేయడం వల్ల లక్ష్యం చేరుకోవచ్చన్నారు. విద్యుత్ బల్బ్‌ను కనుగొన్న థామస్ ఎడిసన్ ఒకటి కాదు రెండు కాదు వందలసార్లు ప్రయత్నించి చివరకు విజయం సాధించారని గుర్తుచేశారు. తాబేలు నేలపై, నీటిలో నడుస్తుందని దానిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. చేసే పనిలో కృషి, పట్టుదల, అంకితభావం ఉంటే ఎప్పటికైనా విజయం వరిస్తుందన్నారు. తన తండ్రి ఐఏఎస్ అధికారి అని, తనను మాత్రం పోలీసు కావద్దని, నువ్వు పోలీసు ఉద్యోగానికి సరిపడవని గుర్తుచేశారు. అయినప్పటికి తాను పోలీసు శాఖలో అనేక పదవులు చేపట్టి సంతృప్తిగా రిటైర్ అయినప్పటికి ప్రభుత్వ సలహాదారుగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎకె ఖాన్ విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్ గౌతంరావు, ప్రిన్సిపాల్ అమరేందర్‌రావు, హెచ్‌వోడిలు సిహెచ్‌ఎస్ఎల్ఎన్ శ్రీధర్, డాక్టర్ ఎస్వీ రమణ, బాపీరాజు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఇండస్ట్రియల్ హబ్‌గా 'మహేశ్వరం'

● ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

మహేశ్వరం: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోగల రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఇండస్ట్రియ్ హబ్‌గా మారబోతోం ధని, అందుకోసం దేశ విధేశాల పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిరాల హార్డ్‌వేర్ పార్కులో జిల్లా మంత్రి మహేందర్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డితో కలిసి కళ్యాణి రఫైల్ డిపెన్స్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ప్రయివేటు పరిశ్రమను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న టీఎస్ ఐపాస్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా పరిశ్రమలు స్థాపించడానికి దేశ విదేశాల పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో నూతన పరిశ్రమలు చాల ఏర్పాటయ్యాయన్నారు. రావిరాల పరిధిలో ఏర్పాటు చేసిన కళ్యాణి రఫైల్ పరిశ్రమలో ప్రస్తుతం 13 వందల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. అదే విధంగా తాజాగా మహేశ్వరం మండలంలో ఎలక్ట్రానిక్ క్లస్టర్‌ను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందన్నారు. 667 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న ఎలాక్ట్రానిక్ క్లస్టర్ త్వరలో ఏర్పాటు కానుందన్నారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహంతో రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమలు స్థాపనకు ప్రపంచంలోని వివిద దేశాల పారిశ్రామిక వేత్తలు పోటీ పడి ముందుకు రావడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. కళ్యాణి రఫైల్ పరిశ్రమలో తయారు కానున్న రిమోట్ సిస్టమ్స్, మిలటరీ సాయుధ బలగాలకు సంబందించిన పరికరాలు ప్రపంచంలోని దేవ విదేశాలకు సరఫరా కావడం మన తెలంగాణ రాష్ట్రం కల్పించిన ఘనతగా చెప్పవచ్చున్నారు. రంగారెడ్డి జిల్లాలోని వేలాది మంది నిరుద్యోగ యువత పరిశ్రమలను సద్వినియోగ పర్చుకొని ఉపాధిని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవానాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పరిశ్రమ ప్రతినిదులు పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి కేటీఆర్



పారిశ్రామిక వేత్తలతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

కళ్యాణి రఫైల్ పరిశ్రమ చైర్మన్ బాబా సాహెబ్

దేశ విదేశాల్లో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు కావాల్సిన మౌళికవసతులను కల్పిస్తూ ప్రోత్సహిస్తుందని కళ్యాణి రఫైల్ పరిశ్రమ చెర్మన్ బాబా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఇజ్రాయెల్ నుంచి ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ ఐపాస్ ద్వారా విదేశాల్లో ఉన్న పారిశ్రామిక వేత్తలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. కళ్యాణి రఫైల్ పరిశ్రమలో ఉత్పత్తి చేసే రిమోట్ వెపన్స్ సిస్టమ్స్, సాయుధ బలగాలకు సంబంధించిన పరికరాలు ప్రపంచంలోని దేశాలన్నింటికి సఋపరా చేసేలా ప్రయత్నిస్తున్నామన్నారు. అంతే కాకుండా ఈ పరిశ్రమలో వేలాది మందికి ఉపాధి దొరరుకుతుందని పేర్కొన్నారు.

పూలు, పండ్ల ధరలకు రెక్కలు

● వరలక్ష్మీ వ్రతం ఎఫెక్ట్



వికారాబాద్ ఫీచర్స్: శ్రావణ మాసం, అందులోనూ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఉండడంతో మార్కెట్‌లో పూలు, పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ వ్రత ఆచరణకు పుష్పాలు, ఫలాల వినియోగం తప్పనిసరి. ఈ కారణంగా వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడంతో 2 రోజుల వ్యవధిలోనే జిల్లా పరిధిలోని మార్కెట్‌లలో వాటి ధరలు గణనీయంగా పెరిగాయి. దీంతో కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. గతంలో ఎంతో కొంత ఇచ్చి పూలు, పండ్లు కొనమంటూ వినియోగదారులను బ్రతిమిలాడిన వ్యాపారస్తులు, విక్రయదారులు ప్రస్తుతం సీజన్ ఉండడంతో మీ ఇష్టం ఉంటే కొనండి లేకపోతే వెళ్లిపొమ్మంటూ చెబుతున్నా పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కేవలం వీటి ధరలే కాకుండా తమల పాకుల ధరలు కూడా బాగా పెరిగాయి. వారం క్రితం 100 తమలపాకులకు రూ.40 ఉండగా ప్రస్తుతం రూ.50కి చేరింది.

ధరల పెరుగుదల ఇలా..

పూల ధరలు కేజీకి(రూపాయల్లో)..

పూల రకం	వారం క్రితం	ప్రస్తుతం
కనకాంబరాలు	200	300
మల్లెలు	100	180
లిల్లీ పూలు	50	80
జాజి పూలు	100	150
గులాభీలు(వంద)	120	300
బంతి పూలు	30	60

పండ్ల ధరలు (రూపాయల్లో)..

పండ్ల రకం	వారం క్రితం	ప్రస్తుతం
జామ (కిలో)	25	50
ఖర్జూరాలు(కిలో)	35	55
ద్రాక్ష(కిలో)	40	60
మామిడి(కిలో)	30	60
అరటి(డజను)	40	60
యాపిల్(1)	20	35
ఆరెంజ్(1)	10	20

దుమ్ము, ధూళితో ఇబ్బందులు తలెత్తుతున్నాయ్..

● లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

మేడ్చల్ రూరల్ : దుమ్ము, ధూళితో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో గురువారం లారీలను అడ్డుకున్నారు. రావల్‌కోల్ గ్రామ పరిధిలో నాలుగు క్రషర్‌లు ఉన్నాయి. ఈ క్రషర్‌లకు చెందిన లారీలు నిత్యం గ్రామం మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతి రోజు వందలాది ట్రిప్పులుగా వెళుతుంటాయి. ఈ క్రమంలో గ్రామంలో పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి రేగడంతో రోడ్డు పక్కనే ఉన్న పాఠశాలలో విద్యార్థులు, పలువురు గృహవాసులు రోగాల బారిన పడుతున్నారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు గురువారం రోడ్డుపై బైఠాయించి లారీలను అడ్డుకున్నారు. దాదాపు ఆరు గంటల పాటు లారీలను నిలిపివేశారు. ఆందోళనలో భాగంగా గ్రామస్థులు రోడ్డుపైనే భోజనాలు చేశారు. చివరకు క్రషర్‌లకు చెందిన వారు దుమ్ము రేగకుండా నీరు కొట్టిస్తామనీ, పాఠశాలకు తెర కట్టిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రోడ్డుపై భోజనాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

పోచారం సద్భావన గృహాల ధర తగ్గించాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్

ఘట్‌కేసర్: కోట్లాది రూపాయాల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన పోచారం సద్భావన భవనాలు శిథిలావస్థకు చేరుతున్న ప్రభుత్వం లబ్ధిదారులకు అప్పగించకుండ చోద్యం చుస్తుందని భారతీయ జనత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని పోచారం రాజీవ్ స్వగృహ (సద్భావన) భవనాలను గురువారం ఆయన పరిశీ లించారు. మద్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేర్చేందుకు గత ప్రభుత్వం చేపట్టిన ఈ భారీ ఇళ్ల నిర్మాణం అర్ధాంతరంగా అగిపోయి అనేక ఇళ్లు శిథిల మైతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ రాష్ట్రంలోని ఇళ్ళు లేనివారందరికి రెండు పడకల ఇళ్ళు నిర్మించి ఇస్తామని ఎన్నికలలో చెప్పి అధికారం రాగానే వాటిని తుంగలో తోక్కారని అన్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో 35 వేలకు పైగా ఇళ్లు నిర్మించినట్లు తెలిపారు. ఒక్క పోచారంలోనే ఆరువేల ఇళ్లు నిర్మించగా ఇందులో అనేక ఇళ్లు పూర్తయిన , ఇంకా కొన్ని ఇళ్ల నిర్మాణం కావాల్సి ఉందన్నారు. వేలాది ఇళ్లు నిర్మాణం పూర్తి అయినప్పటికీ కేవలం 160 మంది మాత్రమే నివసిస్తూన్నారని గుర్తు చేశారు. అధిక ధరలు నిర్ణయించడం వల్లే ఇళ్లు అర్థాంతరంగా మిగిలిపోయాయని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా రెండు పడకల ఇళ్లు ఇస్తామని చెప్పుతున్నప్పుడు సద్భావన భవనాల ధర తగ్గించి మధ్యతరగతి, ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పిశాచుల అని చెప్పుతున్న ముఖ్యమంత్రి మరి మీ సంగతేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారు పలు ఆక్రమాలు, స్కామ్‌లు చేశారని ప్రజలు గుర్తించి టీఅర్‌ఎస్‌ను అధికారంలోకి తెస్తే మీరు ఏమి ఒరగబెట్టారని ప్రశ్నించారు. స్వయంగా రాష్ట్ర ఆర్థికమంత్రే అభివృద్ధి అంత కేవలం నలుగురి నియోజకవర్గాలలోనే జరుగుతుందని నిట్టుర్చడంతోనే ప్రభుత్వ పనితీరు ఎమిటో తెలిసిపోతుందన్నారు. ప్రభుత్వం నియంతృత్వంతో ముందుకు పోతూ అడిగిన వారిని అణిచివేసే దోరణి అవలంభిస్తుందన్నారు. అడిగిన వారిపై దాడులకు పాల్పడుతూ రాచరిక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. నేరెళ్ళ ఘటన ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రాజీవ్ సద్భావన భవనాల ధరలు తగ్గించి ప్రజలకు అప్పగించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కాంతారావు, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మల్లారెడ్డి, కొంపల్లి మోహన్‌రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నానావత్ బిక్కునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కంభం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏదుగని శ్రీరాములు, అయా మండలాల నాయకులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్